ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephone : 74212 74343

సంపుటి 14
సంచిక 219

విజయవాడ, ఫిబ్రవరి 11, 1974 సోమవారం

4 పేజీలు
18 పైసలు

సంపూర్ణ ఆరోగ్యంపొందండి

పరమూల బలహీనతకు, కళ్ల నష్టమునకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక మనస్తాపులకు చికిత్స చేయబడును.

పెండ్లిముందు-పెండ్లితర్వాతసంప్రదించండి

డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు.

గాంధీనగరం—అలంకార్ టాకీస్ ఎదుట—విజయవాడ-3. ఫోన్ : 74658

సంప్రతించువేళలు : ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు

[ఆదివారం అన్నత్రి పనిచేయును]

ఘంటా చుట్టలు

శ్రేష్ఠమైనవి

ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా వెలువడుటకు పోషించక మీ శరీరానికి తోడ్పడుచు

Depot
N H R Nagar
4 Lane GUNTUR

రేవతి టుబాకో కంపెనీ,
గొలిగూడ హైద్రాబాద్ (A P)

123019

"ప్రస్తుత ఆర్థిక సంక్షోభ పరిష్కారానికి సమైక్య కృషి ఒక్కటే శరణ్యం"

దౌర్జన్యకాండ అందుకు తోడ్పడదని ప్రధాని ఉద్బోధ

సాంబల్‌పూర్ (ఒరిస్సా), ఫిబ్రవరి 10— ధరల పెరుగుదల, నిత్యావసర వస్తువుల కొరత, ఆర్థిక సంక్షోభం, వంటి బృహత్తర సమస్యలను దౌర్జన్యకాండ పరిష్కరించజాలదని, ఈ సమస్యల పరిష్కారానికి సమైక్య కృషి అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

ఇక్కడ, వద్దపూర్‌వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, దౌర్జన్య తత్వాలను ప్రతిపక్షాలు రెచ్చగొడుతున్నవని, దీని వల్ల సమాజంలోని పేదతరగతులవారు హిత్యగా దెబ్బతింటున్నారని ఆమె అన్నారు.

అదువిక పదతులలో వ్యవసాయం చేయడంద్వారా ఉత్పత్తి బాగా పెరిగినదని, అయితే, ఇండో-పాక్ యుద్ధం, కాందిశీకుల రాకపోవటకు హెచ్చు మొత్తంలో డబ్బు ఖర్చు కావడంవల్ల పరిస్థితి మెరుగుపడలేదని ఆమె అన్నారు.

ఆందోళనలు ముఖ్యంగా దారుణ్య తర్యలు ఉత్పత్తిని పెంచడానికిబదులు సమస్యలు పరిష్కారం కాకుండా అవరోధాలు కల్పిస్తున్నవని ప్రధాని పేర్కొన్నారు.

స్వావలంబనకు, ప్రజల కష్టాలతగ్గడానికి వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులు పెరగవలసిన అవశ్యకత కలదని ఆమె చెప్పారు.

ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం, ప్రయివేట్ రంగాలు పరస్పర సహకారంతో పనిచేయాలని శ్రీమతి గాంధి చెప్పారు.

పెద్ద పారిశ్రామిక కుటుంబాలు పరిణతి విస్తరించడానికి అనుమతించారాదని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆమె స్పష్టంచేశారు. అయితే, ఈ విధానం కొన్ని రంగాల పెరుగుదలకు ప్రత్యేకతగిలేదిగా వున్నందువల్ల, సమాజంవల్ల తమకుగల బాధ్యతలను నెరవేర్చని వర్గీకులను మాత్రమే ప్రభుత్వం స్వాధీనంచేసుకొంటున్నదని ప్రధాని వివరించారు.

ప్రాంతీయ అసమానతలు, మతపరమైన మూఢ విశ్వాసాలు, భాషా సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధంగా వున్నాయని ఆమె చెప్పారు.

ప్రగతి పార్టీ విలిన్న సిద్ధాంతాలుగల పార్టీల అవకాశవాద కలయిక అని వర్ణిస్తూ, ఆ పార్టీకి చెందిన ముగ్గురు ముఖ్యమంత్రులు, ఎలా వ్యవహరించినది ప్రజలు గుర్తుంచుకొనాలని శ్రీమతి ఇందిరా గాంధి కోరారు.

ప్రధాని ఢిల్లీ పయనం

కటక్, ఫిబ్రవరి 10— ప్రధాని శ్రీమతి గాంధి ఒరిస్సాలో రెండు రోజుల పర్యటన అనంతరం నేటి సాయంత్రం దూర్కెలా నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

న్యూఢిల్లీలో కొరియా రిపబ్లిక్ ప్రథమ రాయబారి శ్రీ చాన్ హ్యూన్ పక్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి తన నియామక పత్రాలను సమర్పిస్తున్నప్పటి ఫొటో

గుజరాత్ గవర్నర్ సలహాదారుగా శ్రీ సరీన్

అసెంబ్లీని రద్దు చేసేవరకు ఆందోళన కొనసాగింపుకు కార్యాచరణ సంఘం నిర్ణయం

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 10— గుజరాత్‌లో రాష్ట్రపతిపాలన విధించిన పందర్భంలో రాష్ట్రగవర్నర్ సలహాదారుగా శ్రీ హెచ్.సి. సరీన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. శ్రీ సరీన్ ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన అమలులో వున్నప్పుడు ఆ రాష్ట్ర గవర్నర్ సలహాదారుగావ్యవహరించారు.

అసెంబ్లీ రద్దు అయ్యేవరకు ఆందోళన కొనసాగింపు

గుజరాత్‌లో ఆందోళన ప్రారంభించిన ఎం. ఎస్. యూనివర్సిటీ కార్యాచరణ సంఘం అసెంబ్లీ రద్దు అయ్యేవరకు ఆందోళన కొనసాగించాలని నిర్ణయించింది.

సంస్థా కాంగ్రెసు నాయకుని వ్యాఖ్య

గతంలో మూడు మంత్రివర్గాలను పతనగొట్టడానికి దాయ్యిదైన వ్యక్తి ప్రజా వెల్లువకు తట్టుకొనలేకపోయాడని, గుజరాత్ సంస్థా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు బాబూలాల్ భాయి కాంటాకర్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీని రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరపాలని ఆయన కోరారు.

శ్రీ చిమన్‌భాయి పటేల్, రాజీనామా తనకు ఆశ్చర్యం కలిగించలేదని సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే అన్నారు.

గుజరాత్ మంత్రివరం పతనం మొత్తం కాంగ్రెసుపార్టీ ఓటమిగా స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ మధు మెహతా బొంబాయిలో వ్యాఖ్యానించారు.

మంత్రివర్గ పతనంపట్ల గుజరాత్ సంస్థా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దినేష్ మెహతా హర్షం వెలిబుచ్చారు.

శ్రీ జార్జి ఫెర్నాండెజ్ వ్యాఖ్య

గుజరాత్‌నుంచి వ్రజలు పాలాలు నేర్చుకొనాలని ఉత్తర ప్రదేశ్ ప్రజలకు సోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ విజ్ఞప్తి చేశారు.

గుజరాత్‌లో మరొక కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పాటుకు అవకాశం వుందనే వదంతులు అయన వ్యక్తపరిచారు.

"ప్రజా విజయం కమ్యూనిస్టుపార్టీ వ్యాఖ్య

చిమన్‌భాయి పటేల్ మంత్రివరం రాజీనామా- "ప్రజా పోరాటానికి ఎంతో తగ్గ విజయం" అని భారత కమ్యూనిస్టు పార్టీ వర్ణించింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి రాజేశ్వరరావు ఢిల్లీలో ఒక ప్రకటన లో మంత్రివరాన్ని రద్దుచేయడానికి ప్రభుత్వం అన్ని పర్యాయాలు గైకొనాలని కోరారు.

అసెంబ్లీని రద్దుచేసి, కొత్తగా ఎన్నికలు జరపాలని సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషీ కోరారు.

పశ్చిమాసియాలో తాజా పరిస్థితి

శ్రీ స్వర్ణ సింగ్‌కు సాదత్ సలహాదారు వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— పశ్చిమ ఆసియా సంహారణ తరువాత పశ్చిమాసియాలో తాజా పరిస్థితిని గురించి ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ సలహాదారు హసన్-ఎల్-తోహామి మొన్న విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్‌కు తెలియజేశారు.

అరబ్ దేశాలు పెట్రోలు ధర పెంచి సందువల్ల ఇండియావంటి అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిన్నదీ శ్రీ స్వర్ణ సింగ్ వివరించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు, సి.పి.ఐ.ల మధ్య ఎన్నికల సర్దుబాట్లు

డాక్టర్ ఎస్.డి.శర్మ, భూపేష్‌గుప్తాల వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— ఎన్నికల సర్దుబాట్ల విషయంలో ఇటీవల కొన్ని ఇబ్బందులు ఏర్పడినప్పటికి ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలు పరస్పరకల బలపరచుకొంటాయి.

కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నిన్న ఇక్కడ మాట్లాడుతూ సర్దుబాట్లు వున్నచోట కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను బలపరచడం కాంగ్రెసువాదుల కర్తవ్యమని అన్నారు.

మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు కమ్యూనిస్టు పార్టీలకు వ్యతిరేకంగా రెండు పార్టీలు సంయుక్తంగా పోరాడగలవని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా ఉద్ఘాటించారు.

ఈ దశలో రెండు పార్టీల మధ్య సంయోజన రెండు పార్టీల ప్రయోజనాలకు తంగకరమని కాంగ్రెసు, సి.పి.ఐ నాయకులు గుర్తించి ఈ నిర్ణయం గైకొన్నారు.

రెండు పార్టీల అభ్యర్థులు పోటీచేయని నియోజక వర్గాలలో కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థుల విజయానికి సంయుక్తంగా కృషిచేయాలని నాయకులు పేర్కొన్నారు.

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్‌లో 22 స్థానాలను కమ్యూనిస్టు పార్టీకి విడిచిపెట్టారు. మరి ఎది స్థానాలలో మైత్రీపూర్వక పోటీకి అంగీకరించారు. అయితే సి. పి. ఐ. కాంగ్రెసు పార్టీతో 20 స్థానాలలో పోటీ చేస్తున్నది.

మణిపూర్, ఒరిస్సాలకు సంబంధించి రెండు పార్టీల మధ్య జరిగిన ఒప్పందాలలో ఎటి చిక్కులు లేవని డాక్టర్ శర్మ చెప్పారు.

ఒరిస్సాలో ముందుగా అంగీకారానికి వచ్చిన దానికంటె ఎక్కువగా ఒకటి, రెండు నియోజక వర్గాలలో కమ్యూనిస్టు పార్టీ పోటీ చేస్తున్నది.

శ్రీ భూపేష్‌గుప్తా వివరణ

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల మధ్య అక్కడక్కడ వచ్చిన విభేదాలు మితవాద అభివృద్ధి నిరోధకశక్తులను, మత వాదులను ఓడించాలన్న తమ లక్ష్యాన్ని మార్చలేవని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా ఉద్ఘాటించారు.

ఉత్తర ప్రదేశ్‌లో కమ్యూనిస్టుల పైఖరిని గురించి అయన ఇలా చెప్పారు.

"మితవాద శక్తులను తుడిచివేసి, అభివృద్ధి నిరోధకశక్తులు బలహీనపడేలా చూడడమే మా విధానం."

ఒరిస్సా గురించి ప్రస్తావిస్తూ కరూవారాలో కాంగ్రెసుపార్టీ పోటీ పెట్టకపోవడం దురదృష్టకరమని, అయినా సి.పి.ఐ ఎలక్ష్యంతో ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నదో ఆ లక్ష్యంతో పోటీతో ఇది చాలా "చిన్న ఉదంతం" అని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

పుదుచ్చేరిలో ఎ.డి.ఎం.కె.కు రిపబ్లికన్ పార్టీ మద్దతు

పుదుచ్చేరి అసెంబ్లీ స్థానాలకు, కోయంబత్తూరు లోకసభ స్థానానికి జరగనున్న ఎన్నికలలో ఎ.డి.ఎం.కె., కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను బలపరచాలని రిపబ్లికన్ పార్టీ (త్రాగాదేవర్గం) నిన్న అగ్రాలో సమావేశమై నిర్ణయించింది.

అయిదవ ప్రణాళికలో 31 వేల కొత్త పోస్టాఫీసులు

కేంద్ర ఉప మంత్రి శ్రీ పహాడియా వెల్లడి

ఆగ్రా, ఫిబ్రవరి 10— అయిదవ ప్రణాళికలో దేశంలో కొత్తగా 31 వేల తపాలా కార్యాలయాలను తెరవాలని సంకల్పించినట్టు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ ఉప మంత్రి శ్రీ జగన్నాథ్ పహాడియా వెల్లడించారు.

అఖిలభారత టెలిఫోన్ ఇన్‌స్పెక్టర్ల సంఘం వార్షిక మహాసభను నిన్న ఇక్కడి ప్రారంభిస్తూ 5000 పబ్లిక్ కాల్ ఆఫీసులు, 75 వేల కంబైన్డ్ పోస్టు ఆఫీసులు కూడా తెరవనున్నట్టు ఆయన చెప్పారు.

తన మంత్రిత్వశాఖ అయిదవ ప్రణాళిక బడ్జెట్ దాదాపు 1100 కోట్ల మేరకు పుంజుకగలదని అయన చెప్పారు. ప్రస్తుతం పోస్టల్ సర్వీసులు నష్టంలో నడుస్తున్నవని శ్రీ పహాడియా తెలియచేశారు.

బందాదాదుల డియలింగ్ ఎటువంటి అయిదవ ప్రణాళికాకాలంలో దాదాపు 350 ఎగాలకు విస్తరింపజేయనున్నట్టు కేంద్ర ఉప మంత్రి తెలియజేశారు.

50 లైనతో ఆగ్రాను టెలెక్స్‌తో కలపనున్నట్టు అయన వివరించారు.

అపోయింట్‌మెంట్ చైర్మన్ శ్రీ పి. ఎస్. శర్మ మాట్లాడుతూ టెలిఫోన్ ఇన్‌స్పెక్టర్ల వేతనాలను పెంచాలని 25 శాతం సెలక్షన్ గ్రేడ్‌ను కేటాయించాలని కోరారు.

బల్సార్‌లో బాష్పవాయు ప్రయోగం

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 10— బల్సార్‌లో నిన్నరాత్రి మునిసిపల్ రికార్డు రూములు విధ్వంసపెట్టి, పోలీసులపై దాడి కం సీసాలు, రాళ్ళు విసురుతున్న విద్యార్థులు. కార్మికుల సమూహాలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

బందోబస్తు పోలీసు సిబ్బంది, ముగ్గురు ఇతరులను రాళ్ళు దెబ్బలు తగిలినట్టు ఇక్కడికు అందిన అధికారిక సమాచారం తెలుపుతున్నది.

కైరా పట్టణంలో ఒక పిల్లవాడి సాధారణ దుకాణానికి నిప్పు పెట్టబడింది.

రాళ్ళు రువ్విన సంఘటనలు కొన్ని జరగడం నగరంలో పలుచోట్ల 'విజయనూతన రంగం' ఉత్సవాలను నిర్వహించిన తలపెట్టడంతో అహ్మదాబాదులో బస్సు సర్వీసులను ఉపసంహరించారు.

దురాక్రమణ ఉద్దేశం లేదట

అమెరికన్ అధికారుల వాదన

వాషింగ్టన్, ఫిబ్రవరి 10— హిందూ మహా సముద్రంలో గార్షియా దీవిలో నౌకా, వైమానిక స్థావరం నెలకొల్పాలన్న అమెరికా-బ్రిటిష్ పథకంలో దురాక్రమణ ఉద్దేశం ఎదిలేదని అమెరికన్ ఉద్యోగులు మొన్న చెప్పారు.

గార్షియా దీవిలో సైనిక స్థావరం నెలకొల్పడం ఇరుదేశాల గార్షియా దీవిలో నౌకా, వైమానిక స్థావరం నెలకొల్పాలన్న అమెరికా-బ్రిటిష్ పథకంలో దురాక్రమణ ఉద్దేశం ఎదిలేదని అమెరికన్ ఉద్యోగులు మొన్న చెప్పారు.

అమెరికాకు పెట్రోల్

సరఫరాపై నిషేధాన్ని సడలించాలని మూడు అరబ్ రాజ్యాలకు సాదత్ విజ్ఞప్తి

కయిరో, ఫిబ్రవరి 10 — అమెరికాకు పెట్రోల్ సరఫరాపై విధించిన నిషేధాన్ని సడలించవలసిందిగా పెట్రోల్ ఉత్పత్తిచేసే మూడు అరబ్ రాజ్యాలు ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ విజ్ఞప్తి చేశారు.

అరబ్- ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణను అమెరికా చేసిన కృషికి గుర్తింపుగా ఆరాకి పెట్రోల్ సరఫరాపై నిషేధాన్ని సడలించాలని సాదత్ కోరారు.

అయన ఈ విజ్ఞప్తిని సౌదీ అరేబియా, కువైట్, అల్జీరియాలకు చేసినట్టు "అల్ అహ్రాం" పత్రిక వెల్లడించింది.

గోలన్ పర్వత ప్రాంతంలో సిరియా ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణ సమస్యపై సిరియా, కువైట్, సౌదీఅరేబియా, అల్జీరియాలలో ఈజిప్టు ప్రధానమైన సంప్రతింపులు జరుపుతున్నట్టు మరొక కయిరో దినపత్రిక వెల్లడించింది.

అరబ్ ప్రతినిధి ప్రకటన

అరబ్ రాజధానులనుంచి ఇజ్రాయెల్ సేనలు వైదొలగినట్టు అమెరికా చేయగలిగినపక్షంలో అమెరికాకు పెట్రోల్ సరఫరాపై విధించిన నిషేధాన్ని తొలగించగలమని వాషింగ్టన్‌లో అరబ్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

గోలన్ కొండప్రాంతంలో ఇజ్రాయెల్, సిరియా సేనల ఉపసంహరణ జరిగితే అమెరికాకు పెట్రోల్ సరఫరాపై నిషేధాన్ని త్వరలో తొలగించవచ్చునని అరబ్‌రాజ్యాల లీగ్ ప్రత్యేకదూత క్లోవిస్ మాస్మూద్ వెల్లడించారు.

వచ్చే మంగళవారంనాడు ట్రిపోలిలో జరుగనున్న అరబ్ రాజ్యాల మంత్రుల సమావేశంలో ఈ విషయంలో తమ వైఖరిని గురించి చర్చ జరుగుతుందని కూడా అయన చెప్పారు.

ప్రపంచ రాజ్యాలకు ఈజిప్టు విజ్ఞప్తి

ఐరోపా వాణిజ్యపరిక, వ్యవసాయక ప్రయోజనాల్లో ఐరోపా కార్యప్రాంతం పునర్నిర్మాణానికి తోడ్పడాలని ప్రపంచ రాజ్యాలకు ఈజిప్టు విజ్ఞప్తిచేసింది.

ఈజిప్టు పునర్నిర్మాణ శాఖ మంత్రి ఉస్మాన్ అహ్మద్ ఉస్మాన్ ఈ మేరకు విజ్ఞప్తిచేసినట్టు కయిరో వార్తాపత్రిక వెల్లడించింది.

అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభ

గోలన్ పర్వతప్రాంతంలో ఇజ్రాయెల్, సిరియా సేనల ఉపసంహరణ జరిగితే అరబ్ నేతల ఉపసంహరణకు అవకాశాలు పుష్కలమైనట్టు అరబ్ ఎదిగిన గురించి చర్చించడానికి పదిన్నొక్కటి రోజులలో అరబ్ రాజ్యాల పరిమిత శిఖరాగ్రసభ జరుగుతుందని విస్తృత ప్రచారంగల కయిరో పత్రిక వెల్లడించింది.

ఈ మహాసభకు అత్యవసర ప్రాతిపదికపై సర్వహేతువుగానికి ప్రస్తుతం సంప్రదింపులు జరుగుతున్నట్టు అ పత్రిక తెలియజేసింది.

ప్రధాని గోల్డామీర్ ప్రకటన

గోలన్ కొండలలో ఆక్రమిత ప్రాంతం ఇజ్రాయెల్‌తో అవిభాజ్యమైన ప్రాంతంగా తాము పరిగణిస్తున్నట్టు ఇజ్రాయెల్ ప్రధాని గోల్డామీర్ చెప్పారు

అక్టోబర్ యుద్ధం అప్పుడువున్న సిరియా ఇజ్రాయెల్ యుద్ధ విరమణ రేఖకు తూర్పు ఇజ్రాయెల్ ఆక్రమించిన ప్రాంతం అని ఆమె చెప్పినట్టు ఇజ్రాయెల్ రేడియో వెల్లడించింది.

ఈ నెలాఖరులో భారత ప్రధానితో సాదత్ చర్చలు

కయిరో, ఫిబ్రవరి 10— ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ ఈ నెలాఖరులో ఇండియా వచ్చినప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో పశ్చిమాసియా సమస్య గురించి, ఇంధనం సంక్షోభం గురించి చర్చలు జరపగలమని అల్ అహ్రాం పత్రిక నిన్న వెల్లడించింది.

ఈ సమస్యలను అలీనదేశాలు ఏ విధంగా సహకరించుకొనగలవన్న విషయాన్ని కూడా ఈ రెండు దేశాలు చర్చించగలమని ఆ పత్రిక పేర్కొన్నది.

లాహోర్‌లో జరగనున్న ఇస్లామిక్ శిఖరాగ్ర సభకు హాజరైన తర్వాత సాదత్ 24, 25 తేదీలలో ఇండియా సందర్శిస్తారు. ప్రెసిడెంట్ సాదత్ ఇండియా పర్యటించడం ఇదే ప్రథమం కాలదు.

ఉరుదు భాష అభివృద్ధికి రాష్ట్ర స్థాయిలో సంఘం

హైదరాబాద్‌లో మంత్రి శ్రీ మండలి ప్రకటన

జాకీర్ హుస్సేన్ పేర విజయవాడ సమీపంలో కళాశాల

("ఆంధ్రజ్యోతి" వలివిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10— రాష్ట్రంలో ఉరుదు భాష అభివృద్ధికి మార్గాలను, పద్ధతులను సూచించడానికి అధికారులు, ఆనదికారులు పండితులతో కూడిన సమన్వయ సంఘాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని రాష్ట్ర వీడ్కాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడు ప్రకటించారు. ఉరుదు భాషకు తగిన గుర్తింపు ఆచ్చే వసమస్యకు పరిష్కారం చేయడానికి మధ్యవున్న అగాధాన్ని పూడ్చడానికి కూడా ఈ సంఘం మాతవలు చేస్తుంది.

అజామాన్ తరాలి ఉరుదు అధ్యయన ఇక్కడి ఉరుదు హాల్‌వద్ద ఏర్పాటుచేసిన 11 వ ఉరుదు మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు. రాష్ట్రంలో ఉరుదు భాష తెలిసిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అనతితో వున్నారని నాణ్యమైనత తొందరలో వారిని ఎంతో సైనికరకానికి తగిన తర్యలు అమలుజరపాలని కోరుకున్నట్టు మంత్రి తెలియజేశారు.

ఈ విషయంలో ఏ చర్య అయినా తీసుకునుముందు ఉరుదు భాష విషయంలో గుల్జార్ కమిటి చేసిన సిఫారసులను ప్రభుత్వం పరిశీలించాలనుకుంటున్నదని, ఆ సిఫారసులను త్వరలో ప్రజాకి సమర్పించవచ్చునని శ్రీ కృష్ణారావు చెప్పారు.

మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ పేర ఒక డిగ్రీ కళాశాలను విజయవాడ వద్ద ప్రభుత్వం ఏర్పాటుచేయబోతున్నదని, అక్కడ ఉరుదు భాషలోకూడా బోధన వుంటుందని శ్రీ కృష్ణారావు చెప్పారు.

రెండవ అధికార భాషగా ఉరుదు

ఉరుదు మాట్లాడే ప్రజలు పది శాతం కంటే ఎక్కువగా వున్న రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉరుదును రెండవ అధికార భాషగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని మహాసభ కోరింది.

"విద్యావిషయకాలం" అన్న మాటల స్థానంలో "విశిష్ట ప్రయోజనాలు" అన్న మాటలను చేర్చి అధికారభాషల చట్టాన్ని సవరించాలని మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

మహాసభకు మాజీ హోమ్ శాఖ మంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

ఉరుదు దిన పత్రిక "సియాసత్" ఎడిటర్, అంజామాన్ సంస్థ కార్యదర్శి శ్రీ అబిద్ అలీఖాన్ స్వాగతం చెప్పారు.

కాసనపత్యుడు శ్రీ రహమాన్ అలీ, డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్, పార్లమెంటు సభ్యులు శ్రీ రామగోపాల్ రెడ్డి, శ్రీ మనోహర్‌రాజ్ కాగేనా, ప్రొఫెసర్ హుమాయిన్ షాహిద్, కాసనపత్యుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర వరలో ప్రసంగించినవారిలో వున్నారు.

కర్నూలులో కోటి వ్యయంతో వనస్పతి ఫ్యాక్టరీ

రాయలసీమ అభివృద్ధి బోర్డు అధ్యక్షుని వెల్లడి

("ఆంధ్రజ్యోతి" వలివిధి)

కర్నూలు, ఫిబ్రవరి 10— కర్నూలు పట్టణంలోగాని, దాని చుట్టుపక్కల గాని ప్రభుత్వ రంగంలో వనస్పతి చేతుకనగా నూనెకు సంబంధించిన ఫ్యాక్టరీ నెలకొల్పనున్నట్టు రాయలసీమ అభివృద్ధి బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. బి. నరసన్న నేడిక్కడ తెలిపారు.

కర్నూలు జిల్లా వాణిజ్య మండలి నిదవ వారి కోత్సవం సందర్భంగా అయన సభ్యులనుద్దేశించి ప్రసంగించారు.

మరొక యూనిట్‌ను జాతీయ సహకార అభివృద్ధి సంస్థ సహాయంతో చిత్తూరు జిల్లా నెలకొల్పగలమని కూడా అయన చెప్పారు.

కర్నూలు పట్టణంలో చిల్లర, చిన్న వ్యాపారస్తుల నిమిత్తం ఇళ్ళు-షాపులతో కూడిన విజయనగర్ నిర్మాణం విషయంలో తన పలుకుబడిని ఉపయోగించగలనని అయన హామీ ఇచ్చారు.

తొలుత శ్రీ ఎన్. ఎస్. గుప్త స్వాగతోపన్యాసం చేశారు.

కార్యదర్శి శ్రీ వెంకటాచలంచెట్టి నివేదిక చదివారు.

కర్నూలులో టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు

లాన్ టెన్నిస్ రాష్ట్ర ఛాంపియన్ షిప్ పోటీలు కర్నూలులో జరగడంపట్ల ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు శ్రీ రామనాథన్ కృష్ణన్ హర్షం వెలిబుచ్చారు.

బీహార్‌లో కాంగ్రెసు బహిరంగ సభకు అంతరాయం

మధుబని (బీహార్), ఫిబ్రవరి 10— నిన్న ఇక్కడ ప్రారంభమైన ఒక ఎన్నికల ప్రచార సభను ప్రదర్శకులు భగ్నం చేయడంతో బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్, రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ సీతారామ్‌కేసరి ప్రభృతులు దాని సమీపంలో నిలిచివున్న రైల్వే సెలూన్‌లో తలదాచుకొనవలసి వచ్చింది.

ఉప ఎన్నికలు పోటీచేస్తున్న బీహార్ ముఖ్యమంత్రి శ్రీ గఫూర్‌కు వద్దకుగా ఇక్కడ బహిరంగ సభ ప్రారంభంకాగానే కొంత మంది యువకులు వేదికపైకి చెప్పులు, రాళ్ళు విసిరారు. కొడిగుడ్లు, టామాటోలు విసరడం ప్రారంభించారు. అప్పుడు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ప్రసంగిస్తున్నారు.

నాయకులు వేదిక వదిలిపెట్టి నిలిచివున్న రైల్వే సెలూన్ కారు వైపు పరుగుతుండగా వారిని ప్రదర్శకులు వెంబడించారు. ఆ సమాచారం పోలీసులు వచ్చి గుంపును చెదరగొట్టారు.

వినియోగదారుల ధరల సూచి

హైదరాబాద్, ఫిబ్రవరి 10— రాష్ట్రంలోని పేదల కుటుంబాలలో కార్మిక కర్షక మధ్యతరగతుల ధరల సూచి 1163 డిసెంబరు నాటికి ఈ కింది విధంగా వుంది.

హైదరాబాద్ 257, విశాఖపట్నం 239, కరీంనగర్ 223, రాజమండ్రి 240 అనంతపురం 244, నల్గొండ 242 [illegible] 230 1960 లో ధరల సూచి 100 ప్రాతిపదికగా వుంది.

ఆందోళనలకు కారణమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృఢ దీక్ష

కాకినాడ సమీపంలో సిమెంట్ ఉత్పత్తుల పరిశ్రమను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" వలివిధి)

కాకినాడ, ఫిబ్రవరి 10— రాష్ట్రంలో ఇటీవలకు ఆందోళనలు జరగడానికి కారణభూతమైన విద్యావంతులలో నిరుద్యోగం, యువకులలో నిరాశానిస్పృహలను నిర్మూలించడానికి, రాష్ట్రాన్ని పారిశ్రామికం చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేటి ఉదయం ఇక్కడికు సమీపంలోని మాధవపట్నం వద్ద మధ్యతరహా పరిశ్రమకు ప్రారంభోత్సవంచేస్తూ ప్రకటించారు.

22 లక్షల రూపాయల వ్యయంతో నెలకొల్పిన శ్రీనివాస సిమెంట్ ప్రోడక్ట్స్ సంస్థకు అయన ప్రారంభోత్సవం చేస్తూ అలా అన్నారు.

ప్రకృతి వైపరీత్యాలను గురించి కాలి ఇప్పటికే ఒకటి, రెండు సంవత్సరాలకు గురిచేస్తూ వ్యవసాయం ఇక్కడికు సమీపంలోని మాధవపట్నం వల్ల మాత్రం ప్రజల తలసరి ఆదాయం పెరగాలంటే, పరిశ్రమలవల్ల మాత్రమే సాధ్యమని వివరించారు.

బ్యాంకులు జాతీయమైనా, వాటిలో పనిచేసే ఉద్యోగుల దృక్పథం మాత్రం జాతీయం కాలేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

వరపతి సౌకర్యాలపై ఇటీవల విడిచిన అంశాల గురించి ప్రస్తావిస్తూ, ఉత్పత్తి ప్రధానమైన పరిశ్రమలకు ఋణాలు ఇవ్వడంలో అంశాలను తొలగించవలసిందిగా ఇటీవల రిజర్వు బ్యాంకు సమావేశాలలో తాను విజ్ఞప్తి చేసినట్టు తెలియజేశారు.

సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్.

(మిగతా 2వ పేజీలో)

బ్రిటన్‌లో పొగ్గుగని కార్మికుల సమ్మె

లండన్, ఫిబ్రవరి 10—బ్రిటన్‌లో 280 వేల మంది బొగ్గుగని కార్మికులు శనివారం అర్ధరాత్రి నుంచి సమ్మె ప్రారంభించడంతో దేశం మరొక ఆర్థిక సంక్షోభంలో పడింది.

రాత్రిపూట పనులు ఎన్నికల ప్రచారంలో నిమగ్నులు కాగా పగలే బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ ఎ. రామయ్య మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 10— ప్రముఖ సమిత, తెలుగు తమిళ చిత్రాల నిర్మాత శ్రీ ఎ. రామయ్య నిన్న అర్ధర

1974 ఫిబ్రవరి 11 సోమవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
మాఘ బహుళ పంచమి
సంపన్న రా. 8 32
హస్త ఉ॥ 11 22
వర్జ్యం రా. 1 23 నుంచి 8 09 వరకు

1974 ఫిబ్రవరి 12 మంగళవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
మాఘ బహుళ షష్ఠి
పూర్వ రా॥ 9 08
చిత్ర ఉ॥ 11 26
వర్జ్యం సా॥ 5 08 నుంచి 6 46 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ

ప్రభుత్వ శాఖలలో లక్షలాది రూపాయల దుర్వినియోగం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 9— ఉద్యోగులు పీఎఎక్కువ పెద్ద మొత్తాలలో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయగా రాష్ట్ర ప్రభుత్వం మౌనంవహిస్తూ చూస్తూ వచ్చిందని ధనం దుర్వినియోగం అయిన ప్రతి కేసులో విచారణకు నియమించండిన ఉద్యోగులు తమ బాధ్యతలను రెండు మూడేళ్ళ వరకు పూర్తిచేయడం లేదని భారత ప్రభుత్వ కంట్రోలర్, ఆడిటర్ జనరల్ తన నివేదికలో పేర్కొన్నారు.

1973 ఏప్రిల్ నాటికి మొత్తం 80 లక్షల 42 వేల రూపాయల దుర్వినియోగం చేయబడిన 1200 కేసులు పెండింగ్‌లో వున్నాయి.

వీటిలో రెవెన్యూశాఖలోనే 798 కేసులు వున్నాయి. ఆ శాఖలో 40 లక్షల 17 వేల వరకు ధనం దుర్వినియోగం అయిన సందర్భాలు వున్నాయి.

ఆహార వ్యవసాయ శాఖలో మొత్తం 26 లక్షల 90 వేల మేరకు ధనం దుర్వినియోగంఅయిన కేసులు 253 వున్నాయి.

నియమింపబడిన 2, 3 సంవత్సరాల తరువాత కూడా ఎంక్వయిరీ అవసరమైన తమ పూర్తి చేయని అనర్హతకలిగిన అంశాలు ఈ నివేదికలో వున్నాయి.

నివేదికలో ఈ కింది అనర్హతకలిగిన రెండు కేసులను పేర్కొన్నారు.

కడపలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో హెడ్‌క్లర్క్ 23 382 రూపాయలు దుర్వినియోగంచేసి 1970 అక్టోబర్‌లో కనిపించకుండా పోయాడు. ఆతనిని పన్నిచ్‌లో చేసి. ఈ విషయాన్ని దర్యాప్తు జరపడానికి 1970 డిసెంబర్‌లో ఒక అసిస్టెంట్ నియమించాడు. కడచిన సంవత్సరం ఏప్రిల్‌వరకు. ఆయన తన విచారణను ముగించలేదు

హైదరాబాద్ పబ్లిక్ ఇన్సరీ ఆఫీసులో 3 లక్షల 76 వేల మేరకు దుర్వినియోగం జరుగగా. ఆ విషయంపై విచారణ 1970 ఎ బవరి నుంచి 1973 ఏప్రిల్‌వరకు పెండింగులో వుంది. ఈ కేసులో తరువాత ఏమైనా చర్య తీసుకున్నది. లేనిది తెలియచూడడం లేదు

1970-71 లో జిల్లా పరిషత్‌లలో 60 లక్షలకు పైబడి ధనం దుర్వినియోగం అయినట్టు ఆడిటర్, కంట్రోలర్ జనరల్ పేర్కొన్నారు.

ఆంగ్లో-అమెరికన్ చర్యలపట్ల ఇండొనీసియా ఆందోళన

జకార్తా, ఫిబ్రవరి 10— ఇండొనీసియన్ ప్రెసిడెంట్ సుహార్తో హిందూమహాసముద్రం ప్రాంతంలోని డీగో గార్సియా దీవిలో అమెరికన్, బ్రిటిష్ సైనిక కార్యకలాపాలను అధికతరం చేయడంపట్ల విస్మయం తన ఆందోళన వ్యక్తంచేశారు.

నలుగురు కొత్త ఇండొనీసియన్ రాయబారుల వందనీ స్వీకారం సందర్భంలో ప్రెసిడెంట్ సుహార్తో మాట్లాడుతూ. ఇట్టి చర్యలు ఈ ప్రాంతాన్ని కాంతిమండలంగా చేయడానికి జరుపుతున్న ప్రయత్నాలకు దోహదం కాజాలవని హెచ్చరించారు.

ఈ ప్రాంతంలో విదేశ సైనిక బలాన్ని రక్షణావసరాలకు మించి పెంచడం ఇండొనీసియాకు ఆందోళనకరమని ఆయన తెలిపారు.

కొలంబో వైఖరి

కొలంబో, ఫిబ్రవరి 10— శ్రీలంక ప్రధాని సిరిమావో బండారనాయకే డీగో గార్సియా దీవిలో నౌకా, వైమానిక స్థావరాలను అభివృద్ధిపరచడానికి సంయుక్త ప్రణాళికను నిర్ణయించినట్లు వెలువడిన వార్తల గురించి అమెరికా, బ్రిటన్‌లనుంచి స్పష్టీకరణను కోరినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై తమకు సమాచారం అందిన తర్వాత శ్రీమతి బండారనాయకే ఒక ప్రకటన చేయగలరని భావిస్తున్నారు.

బొంబాయిలో రష్యన్ యుద్ధ నౌకలు

రెండు సోవియెట్ యుద్ధ నౌకలు ఐన్న ఇక్కడికి చేరాయి. అందులో ఒకటి క్రూయిజర్ "నెవ్స్కాయిస్" రెండవది డిస్ట్రాయర్ "స్పోసోబ్నీ" కమెండోర్ భరత్ రేస్ కోవ్ ఈ నౌకలకు అధిపతిగా వున్నారు.

పశ్చిమ నౌకాదళం ప్రధానాధికారి వైస్-అడ్మిరల్ జె. కరిలీవ్ బలాల్ద రేవువద్ద వాటికి స్వాగతం చెప్పారు.

సోవియెట్ నౌకలు పసిఫిక్, హిందూ మహాసముద్రాలలో శిక్షణ పూర్వకమైన యాత్రలు జరుపుతున్నాయి. ఈ యాత్రలు నిర్ణీత సమయాలలో కొనసాగుతున్నట్లే. ఈ నౌకలు ఫిబ్రవరి 15 వ తేదీవరకు బొంబాయిలో వుంటాయి.

అఖిలభారత శాంతి, సౌహార్ద సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— హిందూ మహా సముద్ర ప్రాంతంలోని డీగో గార్సియాలో బ్రిటన్, అమెరికాలు సమగ్రమైన నౌకా, వైమానిక స్థావరాన్ని నెలకొల్పుతున్నందుకు నిరసనగా దేశమంతటా సభలు ప్రదర్శనలు జరగాలని ఐన్న అఖిలభారత శాంతి, సౌహార్ద సంఘం విజ్ఞప్తి చేసింది.

గ్రామీణవిద్యుచ్ఛక్తి సహకార సంఘాలు

ప్రోత్సహించాలని రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్ధేశ్వర్ ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్, యు. పి. మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక రాష్ట్రాలలో గత నాలుగేళ్ళుగా బడు గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలు పనిచేస్తున్నాయి.

వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల కోసం విద్యుచ్ఛక్తి కనెక్షన్లు మామూలుగా అధికారవర్గాల ద్వారాకన్నా గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలద్వారా త్వరితంగా లభించినట్లు పరిశీలనలో తేలింది.

పుదుచ్చేరిలో సి. పి. ఐ. మద్దతుకు శ్రీ కామరాజ్ పరతు

పుదుచ్చేరి, ఫిబ్రవరి 10 — పుదుచ్చేరి శాసనసభకు జరగనున్న ఎన్నికలలో అన్నా డి. ఎం. కె తో తనకుగల పొత్తును వదలుకున్నట్లయితే, సి. పి. ఐ కి తాము మద్దతు యివ్వగలమని సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె కామరాజ్ హామీనిచ్చారు.

ఐన్న ఇక్కడికి సమీపంలో రెడ్డియార్ పాలెంలో ఒక ఎన్నికల ప్రచార సభలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ, సి పి ఐ. ఇందుకు ఒప్పుకున్నట్లయితే రెడ్డియార్ పాలెం నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థిని ఉపసంహరించుకోవడానికి కూడా సంసిద్ధతను వ్యక్తంచేశారు.

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని ఇందిరా కాంగ్రెస్‌లు మాత్రమే సరిదిద్దగలవని. అందువల్ల రెండునార్టీలు పొత్తు కలవడంలో తప్పులేదని ఆయన స్పష్టంచేశారు.

పరిశీలకుల ఆసక్తి

పుదుచ్చేరి. కోయంబత్తూరు ఎన్నికల కోసం పరిశీలకులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు ఈ ఎన్నికల పరిణామాలవల్ల వారిని వేధిస్తున్న ప్రశ్నలు కొన్నింటికి సమాధానాలు లభించవచ్చు.

పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంలో డి. ఎం కె తోపాటు, కాంగ్రెసు సంస్థా కాంగ్రెసులు, అన్నా డి. ఎం. కె, సి పి ఐ పొత్తుకలిసి అధికారం కైవసంచేసుకోడానికి పోటీపడుతున్నారు.

34 మంది సభ్యులు వుండే పుదుచ్చేరి అసెంబ్లీకి పార్టీలవారీగా పోటీచేస్తున్న అభ్యర్థుల వివరాలు: డి. ఎం. కె. 28 సంస్థా కాంగ్రెసు 18, కాంగ్రెసు 14. అన్నా డి. ఎం. కె. 21. ఎ. ఐ. ఐ. 17. సి. పి. ఐ. 6, డి ఎం. కె నలుగురు ఇండిపెండెంట్లకు, అన్నా డి. ఎం. కె. ఇద్దరికి మద్దతు యిస్తున్నాయి.

పుదుచ్చేరి లోకసభ స్థానానికి అన్నా డి. ఎం. కె., కాంగ్రెసు, డి. ఎం. కె వగైరా ఏడు పార్టీలు పోటీచేస్తున్నాయి. కోయంబత్తూరు లోకసభ స్థానానికి ఆరుగురు పోటీ చేస్తున్నారు. కోయంబత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా ఎన్నిక ఇక్కడి జరుగనున్నది.

సమస్యల నివృత్తికి ప్రభుత్వం దృఢదీక్ష

(1 వ పేజీ తరువాయి)

బి. పి. పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు అల్లూరి బాపిరాజు, ఆర్. తిరుపతిరావు, పి. వి. పి. అధ్యక్షులు వీరమాత నేని వెంకట నారాయణ ఈ సభకు హాజరైనారు.

ధైర్యతోను, కృతనిశ్చయంతోను అధిక లాభాలు, అధిక ప్రయోజనాలను చేకూర్చుటకు పరిశ్రమలపై పెట్టుబడి పెట్టవలసిందని పెద్ద రైతులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమలవల్ల పంజాబ్, హరియానా రాష్ట్రాలు భాగ్యవంతమైనవని ఆయన ఉదహరించారు.

ప్రజలు, దేశం అవసరాలకు అనుగుణంగా పరపతి విధానాలను మార్చుకొనాలని బ్యాంకులను శ్రీ వెంగళరావు విజ్ఞప్తిచేశారు.

టెలిఫోను ఎక్స్ఛేంజికి ప్రారంభోత్సవం

40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆటో టెలిఫోను ఎక్స్ఛేంజ్‌కి 2½ లక్షల ప్రయోగాలు విజయవంతమైనవి. ఇక్కడికి టెలికమ్యూనికేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్ధేశ్వర్ ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్, యు. పి. మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక రాష్ట్రాలలో గత నాలుగేళ్ళుగా బడు గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలు పనిచేస్తున్నాయి.

వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల కోసం విద్యుచ్ఛక్తి కనెక్షన్లు మామూలుగా అధికారవర్గాల ద్వారాకన్నా గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలద్వారా త్వరితంగా లభించినట్లు పరిశీలనలో తేలింది.

బొంబాయిలో మహారాష్ట్రేతర ప్రజలకు భద్రత

శ్రీ ఎ. కె. ఆంథోని వివరణ

కొచ్చిన్, ఫిబ్రవరి 10 — ప్రజలలో దురభిప్రాయాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న శక్తులను అరికట్టి, మహారాష్ట్రేతరులలో తమ భద్రత విషయమై విశ్వాసం నెలకొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి మహారాష్ట్ర ప్రభుత్వానికి సత్వరమే చెప్పినట్లు కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ కె ఆంథోని నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

బొంబాయి నగరంలో దక్షిణాది వారికి ఆస్తి, ప్రాణాలకు భద్రతలేకుండా చేసిన శివసేన హింసా చర్యలు గురించి తాము ప్రధానికి వివేదించామని. ఆమె అందుకు సమాధానం వంపారని శ్రీ ఆంథోని వివరించారు.

కాస్మోపాలిటన్ నగరంగా బొంబాయికి గల మంచి పేరును శివసేన తన కార్యకలాపాలవల్ల నాశనంచేస్తున్నదన్న తన అభిప్రాయంతో ప్రధాన మంత్రి ఏకీభవించారని కూడా ఆయన చెప్పారు.

బొంబాయి పి. సి. సి. అధ్యక్షుని విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 10— బొంబాయి నగర ప్రాంతాలలో దక్షిణ భారతీయులను హడలగొట్టేందుకు పెద్ద ఎత్తున చేస్తున్న ప్రయత్నాలను బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ రజనీపటేల్ ఖండించారు.

కడచిన నెల 25 న శివసేన ఊరేగింపు సందర్భంగా తన వ్యాపారం జరుపుకుంటున్న "హోటల్" ఒకటి కత్తిపోట్లతో మరణించిన సంఘటనను శ్రీ పటేల్ ఉదహరించారు.

నగరంలో గూండాయిజాన్ని అరికట్టడానికి తీవ్రచర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇండియాలో మూడు ప్రయివేట్ పరిశ్రమలకు అమెరికా పెట్టుబడి

మొయినిహాన్ వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 10 — పి ఎల్-480 రూపాయి నిధుల ఒప్పందంపై సంతకాలు జరిగిన తరువాతనే ఇండియాలో ప్రయివేట్ కంపెనీలతోకలసి మూడు పరిశ్రమల స్థాపనకు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది.

ఈ విషయాన్ని ఇండియాలో అమెరికా రాయబారి మొయినిహాన్ మొన్న ఇక్కడి భారతీయ విలేకరులతో ఇష్టాగోష్ఠి సంభాషణలో వెల్లడి చేశారు.

ఎలాంటి పరిశ్రమలపై పెట్టుబడులు పెట్టడం జరిగేది మాదనగానైనా ఆయన వెల్లడి చేయలేదు. పెద్ద ఎత్తున పెట్టుబడులు అవసరం కాగల పరిశ్రమలని మాత్రమే ఆయన అభివర్ణించారు.

ఈనెల 18 వ తేదీన పి. ఎల్ 480 నిధుల ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు జరుగుతాయి. ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యాలపై కాంగ్రెసు వర్గులతోను, కమిటీలతోను ఆయన చర్చలు ముగించారు.

టెలి కమ్యూనికేషన్ల అభివృద్ధికి 137 కోట్లు

ఐదవ ప్రణాళికలో కేటాయించినట్టు వెల్లడి

మదురై, ఫిబ్రవరి 10— దేశమంతటా టెలికమ్యూనికేషన్ వ్యవస్థని పెద్దఎత్తున పెంచడానికి ఐదవ ప్రణాళికలో 137 కోట్ల రూపాయలు కేటాయించినట్టు కేంద్ర కమ్యూనికేషన్లశాఖ స్టేట్ మంత్రి ప్రొఫెసర్ షేర్ సింగ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

పత్రికలవారితో మాట్లాడుతూ, ఐదు కోట్ల రూపాయలు కేవలం అవసరమైన భూమ్యగ్రి కోసం ఖర్చు చేయనున్నట్టు కూడా శ్రీ షేర్ సింగ్ చెప్పారు.

రోజూ ఉత్తరాలు బట్వాడా చేసే పద్ధతి తమిళనాడులో 99శాతం గ్రామాలలో అమలులోవుందని. ఆవిధంగాతమిళనాడుప్రభుత్వం స్థానాన్ని పొందిందని శ్రీ సింగ్ తెలిపారు. మిగిలిన ఒక శాతం గ్రామాలలో కూడా వారానికి రెండు. మూడు సార్లు ఉత్తరాలు బట్వాడా జరుగుతున్నదని చెప్పారు.

ఐదవ ప్రణాళికలో దేశంమొత్తంలోగల గ్రామాలలో రోజూ ఉత్తరాల బట్వాడా పద్ధతి అమలు జరుగుతుందని జూడ ఆయన వివరించారు.

దేశంలో టెలిఫోన్లకు నివేదికపైనవున్న తీవ్ర పుందని. వెయిటింగ్ లిస్టులో నాలుగు లక్షల మంది వున్నారని ఆయన చెప్పారు.

రానున్న రెండు ప్రణాళికలలో టెలిఫోన్ సామగ్రి తయారు చేసే సిమిత్తం మరి అదు ఫ్యాక్టరీలు నెలకొల్పాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలిపారు.

పత్రికా గోష్ఠిలో తమిళనాడు సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎం. జానకి రామన్ కూడా పాల్గొంటూ మదురైలో 1974 మార్చిలో ట్రంక్ ఆటోమాటిక్ ఎక్స్ఛేంజి ప్రారంభింపబడనున్నట్టు చెప్పారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చే అయిదేళ్ళలో పూర్తి

కేంద్రం ఏటా 15 కోట్లు యివ్వనున్నట్టు జగ్గయ్యపేట సభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9— గుంటూరు, ఖమ్మం, నల్గొండ, ఒంగోలు, కృష్ణాజిల్లాలకు ప్రాణాధారమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి వచ్చే అయిదేళ్ళలోను సంవత్సరానికి 15 కోట్ల రూపాయల చొప్పున యివ్వడానికి ప్రధాని అంగీకరించారని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

ఇందువల్ల 1974 జూన్ నాటికి పాలేరుకు నీరు వదలడానికి వీలుపడుతుందని ఆయన చెప్పారు. దరిద్రం, నిరుద్యోగం అల్లర్లకు ముఖ్యకారణాలని. వీటి నిర్మూలనకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపై కృషి చేస్తున్నదని. ఈ కృషిలో ప్రజలు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు.

జగ్గయ్యపేటలో రానున్న అసెంబ్లీ ఉపఎన్నికను ముఖ్యమంత్రి ప్రస్తావించి, స్థానిక తగాదాలు విస్మరించి, సభ్యులతో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని. సంస్థకు, ప్రభుత్వానికి బలం చేకూర్చాలని ఆయన కోరారు.

ఇబ్రహీంపట్నం వద్ద ధర్మల్ విద్యుత్ కేంద్రం. రాయనపాడువద్ద వ్యాగన్‌ల మరమ్మతు కర్మాగారం. మచిలీపట్నంవద్ద పైర్ల కర్మాగారం రూపొందాలన్నదేతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా గొప్ప పురోగతి సాధించగలదని ఆయన చెప్పారు.

బి. ఇడి. టీచర్లకు సెలెక్షన్ గ్రేడ్

దశలవారీగా మంజూరుకు ప్రభుత్వం సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10— వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి 600 మంది బి. ఇడి. అసిస్టెంటులకు సెలెక్షన్ గ్రేడ్ లభించేందుకు వీలుగా రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు తగు ఉత్తర్వులు తీసుకుంటున్నట్టు అధికారికంగా తెలిసింది.

ప్రభుత్వేతర సెకండరీ స్కూళ్ళలోని బి. ఇడి. అసిస్టెంటులకు సెలెక్షన్ గ్రేడ్ పోస్టులు కల్పించడానికి 1-70 లో ప్రభుత్వం మార్గదర్శకాలు అంగీకరించి వున్నది. ఈ కేడర్‌లో ఎంతమంది వున్నారో వివిధ మేనేజ్‌మెంట్లు ఇచ్చిన వివరాలు విద్యాశాఖ ఇప్పుడు సమకూర్చుకున్నది.

మొత్తం పోస్టులు 10284 వుండగా ఇందులో మూడవవంతు అయిన 3421 పోస్టులను ఏడాదికి 500 చొప్పున మంజూరు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది

1980 లో దీనిని దశగా 421 పోస్టులను మంజూరు చేయడంతో ఈ కార్యక్రమం పూర్తి అవుతుంది

మొత్తం ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో హిందీ లెక్చరర్లు

విద్యా మంత్రికి శాసనమండలి సభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 10— హిందీ పోస్టులకు అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో మంజూరైనవిధంగా హిందీ లెక్చరర్లను నియమించాలని. ఎం. ఎ. అర్హతగల హిందీ టీచర్లు హైస్కూళ్ళలో పనిచేసే వారికి జూనియర్ కాలేజీలో లెక్చరర్లుగా అవకాశం కలిగించాలని శాసనమండలి సభ్యుడు శ్రీ మన్నవ గిరిధరరావు విద్యామంత్రికి విజ్ఞప్తి చేశారు.

జూనియర్ కాలేజి లెక్చరర్లకు ప్రిన్సిపాల్స్‌కు ఏర్పరచిన వేతనాలు 1969 లో సవరించడం జరుగలేదని. ఐటిని డిగ్రీ కాలేజి అధ్యాపకులతో సమానంగా పెంచవలసి చేయాలని కోరారు.

గతంలో జిల్లా పరిషత్తులలో పనిచేసే ప్రస్తుతం జూనియర్ కాలేజీలకు పంపిన అధ్యాపకుల విషయంలో వేతన నిర్ణయం జరుగలేదని. ప్రావిడెంట్ ఫండ్ లెక్కలను జిల్లా పరిషత్తు వారు జూనియర్ కాలేజీ యాజమాన్యానికి గత ఐదు ఏళ్లగా అందిచేయలేదని. పలువురికి ఇంక్రిమెంట్లు కూడ ఇవ్వలేదని ఆయన మంత్రికి వివరించారు.

జూలకల్లులో పశువుల ఆసుపత్రికి శంకుస్థాపన

పిడుగురాళ్ళ, ఫిబ్రవరి 10— మొన్న గుంటూరు జిల్లా పమితికి చెందిన జూలకల్లులో పశువుల ఆసుపత్రికి జిల్లా వెటర్నరీ అధికారి శ్రీ బి. నారాయణరావు శంకుస్థాపన చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఎస్ అంజనేయులురెడ్డి బి. డి. ఓ శ్రీ కె నరహరి మాట్లాడారు.

హరిజనులందరికి నివేశన స్థలాల పంపిణీ

నల్గొండజిల్లాలో చక్కెర ఫ్యాక్టరీల స్థాపనకు కూడా నడిగూడెం సభలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

నడిగూడెం, ఫిబ్రవరి 10 — ఎంత డబ్బు వ్యయమైనా అయినా సరే. రెండేళ్ళలో రాష్ట్రంలో దున్నులవర్గాల వారందరికి ఇళ్ళ స్థలాలు పంచిపెట్టడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

కడచిన జనవరి 18 న నడిగూడెం గ్రామవాసులు ట్యాంకుపై దాడిచేసిన సక్కలైట్లను పట్టుకున్నందుకు వారికి స్వయంగా అభినందనలు తెలిపి. ఒకానొకటుల పంచిపెట్టడానికి శ్రీ వెంగళరావు నిన్న విజయవాడనుంచి ఇక్కడికు వచ్చారు గ్రామవాసులు 20 మందికి ఆయన 500 రూపాయల చొప్పున సగద ఒకానొకటుల ప్రకటించి పత్రాలు ఇచ్చారు.

ముఖ్యమంత్రి ఏమ ప్రసంగం కొనసాగినూ, నల్గొండజిల్లాకు పారిశ్రామికంగా మంచి భవిష్యత్తు వున్నదని. మిర్యాలగూడ చక్కెర ఫ్యాక్టరీ ఎరి వారంలోపలయిందనీ. హుజూర్‌నగర్‌లో మరొక చక్కెర ఫ్యాక్టరీకి లైసెన్సుయివ్వడం జరిగిందనిచెప్పారు. ఇదికాక, కొదాడులో సహకార రంగంలో మరొక చక్కెర ఫ్యాక్టరీ నెలకొనబోతున్నదని ఆయన ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ఈ పరిశీలనలు. సాగర్ జలాలు రావడంతో నల్గొండ జిల్లా స్వరూపమే మారిపోతున్నదని ఆయన చెప్పారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తుందని హామీయిచ్చారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు నిధులు

ఇప్పటికే 200 కోట్లు వ్యయంచేసిన నాగార్జున సాగర్ ఫలితాలు పూర్తిగా అందలేదని, దీనిని వచ్చే అయిదేళ్ళలో పూర్తి చేసేందుకు ప్రధానమంత్రి ఎలా 15 కోట్ల చొప్పున అయిదేళ్ళపాటు ఇవ్వడానికి అంగీకరించారని ఆయన చెప్పారు.

ఇతర రాష్ట్రాలలో పోలిస్తే మన రాష్ట్రం ఆహారం విషయంలో మెరుగైనదిగా వున్నదని ఆయన చెప్పారు. ఆందోళనలకు స్వస్తి చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కృషిలో సహకరించవలసిందని ఆయన ప్రజలను కోరారు

సక్సలైట్లుగా చెప్పుకుంటూ దోపిడీలు చేస్తున్న వారికి ఒక సిద్ధాంతం గాని, ఆశయంగాని లేదని. పేదప్రజలు వారు ఎలా ఉన్నారనే భయంతో పనిచేయడం ఆయన హెచ్చరించారు. ధైర్య సాహసాలతో ప్రాణాలకు తెగించి సక్సలైట్లను ఎదుర్కొన్న గ్రామస్థులకు ముఖ్యమంత్రి హృదయపూర్వక అభినందనలు తెలియజేసి ఇదియావత్తు దేశానికి ఆదర్శప్రాయమని గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మునగాల తరగణా గ్రామం సమస్యలను వివరిస్తూ అందించిన వినతి పత్రానికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఆ సమస్యలు తప్పకుండా తెలుసుకుని. అభివృద్ధి కమిటీ ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేయగలమని హామీ యిచ్చారు

వేలాది ప్రజలు హాజరైన ఈ సభకు నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె రంగారెడ్డి అధ్యక్షతవహించారు నల్గొండ జిల్లాకు ముఖ్యమంత్రిగా మొదటిసారిగా విచ్చేసిన శ్రీ వెంగళరావు ప్రజల తరపున స్వాగతం పలుకుతూ జిల్లా అభివృద్ధికి పరిశ్రమలు. సాగర్ నీరు లభించవలసిన అవసరాలు శ్రీ రంగారెడ్డి కోరారు

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్ సలాంఖాన్ కడచిన జనవరి 18వ జరిగిన సక్సలైట్ల దాడి. గ్రామస్థుల వీరోచిత తర్యమ వివరించారు.

పరంగల్ రేంజి డి ఐ జి శ్రీ టి పొన్నయ్య జరుపుతి గ్రహీతల పేర్లు చదివారు. జిల్లా ఎస్. పి. శ్రీ జి గురునాథ రావు నివేదిక సమర్పించారు.

ఇదే సభలో డి. ఆర్ ఒ శ్రీ వి డి ఆనంద్ పేర్లు చదవగా ముఖ్యమంత్రి పేదలకు పట్టాలు పంచిపెట్టారు.

కొదాడ జిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు ఆహ్వానపత్రం శ్రీ కె. జితేందర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు.

ఏ. సి. సి అధ్యక్షులు శ్రీ వీరమాతనేని వెంకట నారాయణ. ఆహ్వానపత్రం శ్రీ పి. గోవర్ధనరెడ్డి తదితరులు శ్రీనివాసరావు, నిమ్మల రాములు గోడుగంటి వెంకట కనకయ్య. మాజీమంత్రి శ్రీ అక్కిరాజు రామదేవరావు సహా పలువురు వాయకులు వేదిక నలంకరించారు

కొదాడ ముఖ్యమంత్రి సభాస్థలికి రాగానే పలువురు ప్రముఖులతోపాటు తప్పెట్లు, కాగాలతో లంబాడీలు స్వాగతం పలికారు.

కోదాడ సమితి తరపున అధ్యక్షులు శ్రీ పాపిరెడ్డి హుజూరునగర్ సమితి తరపున అధ్యక్షులు శ్రీ కె ఓంకారం ఇంకా పలువురు మెమోరాండాలు సమర్పించారు. ముఖ్యమంత్రిని పూలమాలలతోముంచెత్తారు

విజయవాడనుంచి ఇక్కడికు వచ్చే దారిలో ఇబ్రహీంపట్నం మంచి ప్రతి గ్రామంవద్ద ముఖ్యమంత్రి బృందానికి స్వాగత తోరణాలతోను. ప్రజల ముకుళిత హస్తాలతోను స్వాగతం చెప్పారు. కోదాడలో ముఖ్యమంత్రికి పునస్వాగతం లభించింది.

డి.బి.ఆర్. మిల్ కార్మికులకు 11 శాతం బోనస్ చెల్లింపు

హైదరాబాద్ ఫిబ్రవరి 10— స్థానిక డి బి ఆర్ మిల్లు కార్మికులు కార్మిక సమస్యకి జరిగిన ఒప్పందం ప్రకారం కార్మికులకు తమ వేతనంలో 11 శాతం బోనస్‌గా అందిస్తుంది యాజమాన్యంతో జరిగిన తర్జనలో కార్మికుల తరపున శ్రీ జి సంజీవరెడ్డి పాల్గొన్నారు

ఈ ఒప్పందం కార్మికులు. యాజమాన్యం మధ్య గల పరస్పరంగా అంగీకరించిన అని శ్రీ సంజీవరెడ్డి నిన్న జరిగిన కార్మికుల సభలో పేర్కొన్నారు

జీవవాక్యం

సిగరెట్లు, అగ్గిపెట్టెల ధరలు పెరిగిపోవడానికి కారణాలు: కిళ్ళీకొట్ల ప్రతినిధి వివరణ

గత నెల 28వ తేదీ "ఆంధ్రజ్యోతి"లో "విజయవాడలో సిగరెట్లు అధిక ధరలకు అమ్మకం" అనేవార్త చదివాను. అధిక ధరలకు సిగరెట్లు అమ్మకానికి చిన్న వ్యాపారులైన కిళ్ళీషాపుల వారు ఎంతమాత్రం బాధ్యులు కారు.

స్థానిక పంపిణీదారులు, వారి హోల్‌సేల్ వ్యాపారస్తులు ఎప్పటికప్పుడు మార్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కిళ్ళీషాపులకు ఇవి. స్థానిక పంపిణీదారు తన సేల్స్‌మన్ ద్వారా కావలసినంత చిల్లర దుకాణాలకు సరఫరా చేస్తే ఈ అధికధరల సమస్య వుండదు ఎదో నామమాత్రంగా ఇది జరిగి మిగిలిన సరుకునంతా దాచి. హోల్‌సేల్ వ్యాపారులకు మిగిలిన సరుకును అమ్మి ద్వారా ఈ అధిక ధరల సమస్యకు కారకులవుతున్నారు

ఇదే అదనుగా భావించి హోల్‌సేల్ వ్యాపారస్తులు తమ స్టాకులను చెలికీలిని మేము హెచ్చురేటుపెట్టి కొన్నాం అని వారు ప్రస్తుతం మేము కంపెనీ రేటుకు అమ్మి రద్దుకు వారు విక్రయిస్తున్నారు. గత్యంతరంలేక మేము దానిని తెచ్చి మాకు లాభం వచ్చే విధంగా హెచ్చు రేటుకు విక్రయిస్తున్నాం

ఇది కాక అగ్గిపెట్టెల రేట్లు కూడా విపరీతంగా పెరుగుతున్నవి అగ్

ఏజెన్సీ ప్రాంతాలలో కొత్త పంటల విధానం

ప్రవేశపెడుతున్నట్టు ఖమ్మం కలెక్టర్ వెల్లడి

విజయవాడలో రాష్ట్ర సర్వోదయ సమ్మేళనం

("ఆంధ్రజ్యోతి" వరదాది)

హైదరాబాద్. ఫిబ్రవరి 10— ఎనిమిదవ రాష్ట్ర సర్వోదయ సమ్మేళనం మూడు రోజుల పాటు విజయవాడలోని గాంధీ పర్వతంపై ఏప్రిల్ ఏడు నుంచి తొమ్మిది వరకు జరుగనుందని సమ్మేళన్ కార్యదర్శి శ్రీ వి. వి. రావు తెలియ జేశారు.

గుజరాత్ మాజీ గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ్ ఈ సమ్మేళనాన్ని ప్రారంభిస్తారు. కుమారి విర్మలా దేశ్‌పాండేతో సహా పలువురు ప్రముఖ సర్వోదయ నాయకులు పాల్గొంటారు. పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కె. ఎల్. రావు చైర్మన్‌గా ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటు అయింది.

వర్గీకృత ప్రకటనలు

ప్ర క ట న

మాఘ పురాణము

శ్రీ శ్రీ. ము శ్రీ మాఘమాసములో చదువవగిన సన్దర్భంము. వెల: రూ. 3-50 లు పోస్టేజీ అదనం. దాసరవస్తారి బుక్ డిపో. మద్రాసు-1.

నో టీ సు

ఇరిదుమూలకముగా తెలియజేయ ఉయేచునగా. మా క్షయింబు ప్రకాశం జిల్లా గిద్దలూరు తాలూకా అకవీడు గ్రామము కాదోజు బాలయ్య కుమారుడు చిన్న గురవయ్యను వారు రోజుల క్రితము అకవీడు గ్రామము కాదోజు నారాయణ మోసగించు ప్రయత్నమాత్ర ఇంటి మంది తి వి కొ వ పోయి మా క్షయింబుడే వారాయి జాగిరి. అక్రమముగా కొన్ని భాగి జాగిరములపైన ప్రేలి ముద్రలు తీసికొన్నట్లు తెలియుచున్నది. వదరు ప్రేలిముద్రలను ఇట్టి కాదోజు నారాయణగాని, మరొకరుగాని దస్తావేజులను సృష్టించిన. అట్టి దస్తావేజులు మా క్షయింబుపు ఉద్దవరువు తాకవనియు, మా క్షయింబుపు తోటలే అన్ రకిత్తడు దస్తావేజులు యిటి వలన ఎవరికి జ్ఞాని ఇవ్వలేదనియు తెలియ జేయుటమైనది.

గిడుగూయం (పం) తురగా రామచంద్రరావు
ది. 7-2-74 అడ్వకేటు.

చెందరు నోటీసు

సాలూరు మునిసిపాలిటీ

1974-75 సంవత్సరము ఈ మునిసిపాలిటీకి కాన్సర్వెన్సీ పరికరములు కొబ్బరినూనె, కొబ్బరి తనె చీపుర్లు. దారు సబ్బులు. మందులు వగైరాలు. చెత్త బండ్లకు ట్రాక్టరుకు రిపేర్లు. డ్రైనేజీరోలు వల్లయి మరియు రిపేర్లు చేయుట. మలేరియా అ బిట్సు. విశాఖపట్నం నుండి తెచ్చుటకు ఫైర్ ట్యూబులు మరియు రిఫ్లెడింగు. వల్కనైజింగులకు గాను. ట్రాక్టరునకు రంగులు వేయుటకు. చెత్త బండ్లకు. నైటు సాయిల్ కాచ్చునకు ఎద్దులు లేక దున్నులు వల్లయిచేయుటకు తే. 25-2-74 ది సాయంకాలము 4.00 గంటలవరకు సీల్డు టెండర్లు ఈ దిగువ నంతకము చేసినవారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తీసికొనబడి. అదే రోజు సాయంకాలం 4.30 గంటలకు టెండరుదార్లు ఎదుటగాని వారిచే లిఖితపూర్వకముగా అధికారం పొందినవారి ఎదుటగాని తెరువబడును. షరతులు. వివరములు. వివరములు తెలుసుకొని టెండరు దాఖలు చేయవలయును.

(సం) డి. శ్రీనివాసరావు పబ్లాయక్.
కమిషనరు & స్పెషలాఫీసరు.
ది 1-2-74 సాలూరు మునిసిపాలిటీ.

వేలము నోటీసు

తెనాలి మునిసిపాలిటీ

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా తెనాలి మునిసిపల్ కౌన్సిల్ వారి అధీనములో వున్న కూరగాయల మార్కెట్టు. చేపల మార్కెట్టు. జంతు వధశాల. మాంసము మార్కెట్టు. పూలు మార్కెట్టు మరియు రోడ్డు మార్జిను పన్నులు 1974-1975 సంవత్సరానికు ఆక్రమణదారులనుండి వీలు వనూలు చేసుకొను హక్కులను మరియు గోదాము. స్టాలు వగైరా గుత్తకిచ్చుటకు. 1974-75 వేలం నోటీసు కేవలము లో వివరించిన షరతులకు లోబడి ది. 4-3-74 వ తేదీ సోమవారం ఉదయము 10-00 గంటల నుండి అవసరమైనచో ఆ తర్వాత తేదీలలో మునిసిపల్ కమిషనరు మరియు స్పెషలు ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన మరి చే ఇతర ఉద్యోగిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) టి. రామమూర్తి. బి. ఏ.
మునిసిపల్ ఆఫీసు తెనాలి } కమిషనరు. మరియు స్పెషల్ ఆఫీసరు.
ది. 6-2-74 } తెనాలి మునిసిపాలిటీ.

అరలక్ష కిమ్మత్తుగల దొంగ టేకుకర్ర

ఖమ్మం జిల్లా కలెక్టరుచే హస్తగతం పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం. ఫిబ్రవరి 10—ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి భద్రాచలం ప్రాంతంలో సర్వటిస్తూ ఇక్కడకు సుమారు 25 కిలోమీటర్లలో వున్న దుమ్ముగూడెం పి. డబ్లు. డి. లాగుల వద్దకు హఠాత్తుగా తనిఖీచేసి సుమారు అరలక్ష కిమ్మత్తు చేసే దొంగటేకుకర్రను పట్టుకొని. అక్కడి పోలీసువారికి అప్పగించారు.

లాక్ మూసివుంచుచెంటు ఈ కర్ర తన అధికారి అనిస్తెంటు ఇంజనీరుకు మద్యప్రదేశ్‌నుంచి గోదావరి నది మీదుగా రవాణాచేసి పేకరించినట్టు కలెక్టరుకు వాంగ్మూలం ఇచ్చినట్టు తెలిసినది.

పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

సహకార కేంద్రం

భద్రాచలం. ఫిబ్రవరి 10— గిరిజన ప్రాంతమయిన భద్రాచలం సబ్ డివిజన్‌లో గిరిజన సమాజాభివృద్ధి దృష్ట్యా గిరిజన వ్యవసాయ సహకార కేంద్రాన్ని నెలకొల్పుమన్నట్లు ఇది శ్రీకాకుళం జిల్లాలో వున్న సహకార వ్యవసాయకేంద్ర ప్రతిపత్తిని పోలివుంటుందని కలెక్టర్ శ్రీ పార్థసారథి తెలియచేశారు.

కొత్త తాలూకా

భద్రాచలం. ఫిబ్రవరి 10— రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో కొత్త తాలూకాను పత్తుపల్లి కేంద్రంగా ఏర్పాటు చేసినది. ఆ తాలూకా గతనెల 31 వ తేదీ నుంచి అమలుకు వచ్చినది.

అమలాపురం ప్రాంతంలో మశూచి వ్యాధి

ముమ్మిడివరం యాత్రికులకు వైద్య శాఖాధికారి విజ్ఞప్తి

కాకినాడ. ఫిబ్రవరి 10—తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం. పరిసర గ్రామాలలోనూ. రామచంద్రపురంలోను మశూచి వ్యాధి సోకుతున్న దృష్ట్యా మహాశివరాత్రి పండుగ సందర్భంగా కోటిపల్లి. ద్రాక్షారామం. మున్తేశ్వరం క్షేత్రాలకు. ముమ్మిడివరం దాలమోగి దర్శనానికి వచ్చే యాత్రికులు మశూచి వాక్సినేషన్లు తీసుకొని రావలసిందిగా తూర్పు గోదావరి జిల్లా వైద్య శాఖాధికారి విజ్ఞప్తిచేశారు.

అత్తిలిలో నాటిక పోటీలు

అత్తిలి ఫిబ్రవరి 10— స్థానిక శ్రీ ఆస్సెం రత్తయ్య నాటక కళాసమితి ద్వితీయ వార్షిక నాటిక పోటీలు వచ్చే నెల 13. 14. 15 వ తేదీలలో జరుగుతాయి. దరఖాస్తులను వచ్చేనెల 15 వ తేదీలోపుగా పంపవలసి వున్నది. ప్రవాసాంధ్రులు కూడా వాల్గొన వచ్చు.

పరకాలసమితి ప్రాంతంలో ఎరువుల సప్లయి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పరకాల. ఫిబ్రవరి 10డెవరింగల్లు జిల్లా పరకాల సమితి పర్యవేక్షణ సమావేశం మున్న పెనిడెంట్ శ్రీ ఎం. నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగినది.

సమితి గ్రామాలలో ఇప్పటివరకు నైట్రోజన్ ఎరువులు 4827 టన్నులు. కాంప్లెక్సు ఎరువులు 3.040 టన్నులు పంపిణీ చేసినట్లు శ్రీ రెడ్డి తెలియచేశారు.

1973-74 రివైజ్డ్ బడ్జెట్టు రు. 28.39. 486 లు. 1974-75 అంచనా బడ్జెట్టు రు. 29.76.210 లు దృవీకరించారు.

కొత్తగా ఎన్నికైన లింగాల వంచాయతీ సర్పంచ్ శ్రీ కె. నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

పరకాల సమితిని పారిశ్రామికరంగా చేపట్టకుండిన జాబితాలో ప్రభుత్వం చేర్చవలెనని శ్రీ మేడిపల్లి మల్లయ్య గత సమావేశంలో చేసిన అభ్యర్థనను సమావేశం ఆమోదించింది.

మురికి బోదెలు

పరకాల. ఫిబ్రవరి 10—వరంగల్లుజిల్లా పరకాల వంచాయతీ సమావేశం ఇటీవల సర్పంచ్ శ్రీ కె. ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన జరిగినది

వంచాయతీ పారిశుధ్యపు నిర్బంధకొరకు 14 వేలతో కాలనీ కలుపడానికి పీపు తీర్మానించారు.

ఈ సంవత్సరం పంచాయతీకి లక్ష 32 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు. లక్ష 23 వేల రూపాయలు వ్యయం చేసినట్లు తెలిపారు.

ఇటీవల పరకాల ప్రాంతంలో పర్యటించిన రెవిన్యూశాఖ మంత్రి శ్రీ కె. నీలమ్మ పరకాలలో మురికి బోదెల ప్రభావం కొరకు నీటుల గురించి అభ్యర్థించుమని. అందుకు ఆయన అంగీకరించారని. లక్ష రూపాయలను ఇచ్చినట్లు అప్పుగా ఇస్తున్నట్టు వారు వంచాయతీకి తెలియచేశారని సర్పంచ్ చెప్పారు.

సాంస్కృతిక సంస్థ

పరకాల. ఫిబ్రవరి 10— ఇక్కడికి పది మైళ్ళ దూరాన వున్న మహ్మద్‌గౌస్‌పల్లిలో "సేవాతాత కళా సమితి" పేర సాంస్కృతిక సంస్థను స్థాపించి ఈ కింది కార్యక్రమాన్ని ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ ఎం. శేషరాజం. ప్రధాన కార్యదర్శి: శ్రీ జి. సదానందం. కోశాధికారి: శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు. ప్రదర్శన నిర్వాహకులు: శ్రీ వి. కామయ్య. శ్రీ ఎ. నారాయణ. శ్రీ జి. కైలాసం.

పొదుపు ఉద్యమం

పరకాల. ఫిబ్రవరి 10— జిల్లా కాపొదుపు ఉద్యమ సంఘం ఇటీవల ఇక్కడ జిల్లా రెవిన్యూ ఆఫీసరు సమక్షంలో ఏర్పాటయినది. ఈ సంఘానికి అధ్యక్షులు స్థానిక సర్పంచ్ శ్రీ కె. ఇంద్రసేనారెడ్డి. ఉపాధ్యక్షులు: తహసీల్దారు శ్రీ రంగనాయకులు. ప్రధాన కార్యదర్శి: వి. డి. ఓ. శ్రీగులాబ్ మొహిద్దీన్. సహాయ కార్యదర్శి: నేషనల్ సేవింగ్స్ అధికారి శ్రీ వి. సరహరి.

అగ్నిప్రమాదంలో బాలిక మృతి

పరకాల ఫిబ్రవరి 10— ఇక్కడికి నాలుగు మైళ్ళ దూరానవున్న కనిపర్తిలో ఇటీవల పదేండ్ల పాప అగ్ని ప్రమాదానికి గురయి మరణించినది.

తలికాగుడానని పరిగడి మంటపేసి కూర్చొన్న అమ్మాయికి తల వెంట్రుకలు అంటుకొని మృత చెందినది.

బస్సు లడీ

పరకాల. ఫిబ్రవరి 10—ఇక్కడికి సమీపానవున్న పల్లంపల్లి వద్ద మొన్న జడారం జారకు వెళ్ళి హన్మకొండ వెళ్ళు బస్సు ఎదురుగా ప్రయాణికులతో వస్తున్న సరోజ సర్వీసు బస్సు డీకొనడంతో దాదాపుందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఒకరి చెయ్యి పూర్తిగా విరిగిపోయినది. తీవ్రంగా గాయాలు తగిలిన నీరు గురిని. పరకొండరిని అస్పత్రికి చేర్చారు.

నకిలీ పది రూపాయల నాణాల తయారీ

అనుమానంపై నెల్లూరులో ముగ్గురి నిర్బంధం

నెల్లూరు. ఫిబ్రవరి 10—నకిలి నాణాలను తయారుచేశారన్న అనుమానంపై రంగశంకరయ్య. వెంకటాచారి అనే ఇద్దరుపుష్పకులను మొన్న ఇక్కడి పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

వారిదగ్గరి నిల్చి పోలీసు చేయగా శంకరయ్య వద్ద పదకొండు పదిరూపాయల నకిలీ నాణాలు. వెంకటాచారివద్ద పది రూపాయి నకిలీ నాణాలు దొరికాయి.

దర్యాప్తు చేయగా భారిచ్చిన సమాచారంపై పోలీసులు రంగాచారి అనే వ్యక్తి గృహాన్ని సోదాచేసి నకిలీ నాణాల తయారికి ఉపకరించే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. రంగాచారిని కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు.

హరిజనులకు శానిటరీ సౌకర్యాలకు 79 వేలు మంజూరు

నల్లగొండ జిల్లాపరిషత్తుచే

నల్లగొండ. ఫిబ్రవరి 10—

నల్లగొండజిల్లా పరిషత్ ఏడవస్థాయి సంఘ సమావేశం ఈ నెల అయిదున ఇక్కడి పరిషత్తు అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది

ఎంప్లాయిమెంట్స్ ఎక్స్ఛేంజి ద్వారా వందయాభై సమితుల అడిగిన వాతావరణంలోని ఉపాధ్యాయ పదవులను నియమించిన నాన్ డి.ఎస్.సి. టీచర్ల ఉద్యోగాల కాంటరాక్టుని మరో మూడు నెలలు పొడిగిస్తూ సమావేశంలో ఒక తీర్మానం చేశారు.

మందినీటి సరఫరా పథకంక్రింద కొత్త కార్యక్రమాలు చేపట్టడానికి ఎల్. బి. ఎస్. సంస్థ మంజూరు చేసిన ఋణం మొత్తం వాటాగా లక్ష 22 వేల రూపాయలు మొత్తాన్ని బాణీజ్య బ్యాంకులో స్వల్పకాలిక డిపాజిట్లు క్రింద వుంచడానికి సమావేశ సభ్యులు నిర్ణయించారు.

రేపాలలోని గ్రామీణ సర్కిల్ వైద్యశాలకు మందులు సరఫరాచేయడానికి జిల్లా పరిషత్తు జనరల్ రెవిన్యూనుంచి పొందిన వెచ్చించడానికి పరిషత్తు ఏకవస్థాయీ సంఘ సభ్యులు నిర్ణయం తీసుకొన్నారు.

హరిజనులకు శానిటరీసౌకర్యాలు కల్పించడానికి 79 వేల రూపాయల మొత్తాన్ని ప్రత్యేకరించారు.

ప్రకృతి వైపరీత్యాలవల్ల ఇప్పుడు కోల్పోయిన కల్యాణి బంగారిగడ్డ గ్రామాలలోని పద్దెరలకు సహాయం చేయడానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు మంజూరు చేసిన ఆరువేల రూపాయలు. 7500 రూపాయల ఇప్పుమొత్తాలను పరిషత్తు ఏకవస్థాయీసంఘ సమావేశ సభ్యులు ఆమోదించారు.

దేవరకొండలోని గిరిజనుల జీవన పరిస్థితులను మెరుగుపర్చడానికి ఒక బృహత్తర పథకాన్ని రూపొందించడానికి అధికారులు యోచిస్తున్నట్టు జిల్లా పరిషత్తు కార్యదర్శి సమావేశ సభ్యులకు తెలియచేశారు.

ముఖ్యమంత్రికి ఆంధ్ర ప్రాంత గ్రామాధికారుల వినతి

హైదరాబాద్. ఫిబ్రవరి 10—ఆంధ్ర ప్రాంతంలో ఉద్యోగుల సమ్మెకాలంలో వాల్గొన్న గ్రామాధికారులకు సమ్మె కాలం వేతనం చెల్లించాలని ముఖ్యమంత్రిని కోరుతూ ఆంధ్ర ప్రాంతీయ గ్రామాధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ జి. వాగేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ మొన్న వినతి పత్రాన్ని అందజేశారు.

90 రోజుల సమ్మెలో 45 రోజులకు వేతనం చెరిందాయి. ఎస్. జి. ఓ. లకు. తదితర ఉద్యోగులకు వున్న పెంపు సౌకర్యం మాకు లేనందు వల్ల మిగతా కాలానికి కూడా వేతనం చెల్లించాలని వారు కోరారు.

పొగాకు పరిశోధన అధ్యయన బృందం

రామచంద్రపురం. ఫిబ్రవరి 10— స్థానిక కేంద్ర పొగాకు పరిశోధనాలయంలో అధ్యయనం చేయడానికి శ్రీ పి. పి. రెడ్డి నాయకత్వాన 14 మంది సభ్యులుగల నేపాల్ పొగాకేతర నిపుణుల బృందం వచ్చి ఆరు రోజులపాటు పొగాకు పరిశోధనలో శిక్షణను పొందినది.

విజయనగరంలో చేపల్ చెన్నిస్ పోటీలు

విజయనగరం. ఫిబ్రవరి 10—స్థానిక అర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన ఇక్కడ వచ్చేనెల రెండు. మూడు. నాలుగవ తేదీలలో జిల్లా బి. శ్రీకాకుళంజిల్లాల వారికి చేపల్ టెన్నిస్ పోటీలను నిర్వహిస్తారు. సింగిల్స్. డబుల్స్‌లో ఇది జరుగుతాయి. ఎంట్రీలను ఈనెల 25 వ తేదీలోపుగా పంపవలసి వున్నది.

క్రీడాకారులకు ఆటరోజులలో ఉచితంగా భోజన. వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. రత్నారావు తెలియచేశారు.

వివాహ మహోత్సవం

హైదరాబాద్. ఫిబ్రవరి 10— దక్షిణ మధ్య రైల్వే చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ ఎల్. డి. ఫిలిప్ సహార్థ ప్రధానుడు. తిరువీరపల్లికి చెందిన కీర్తిశేషులు ప్రొఫెసర్ ఎం. ఆర్. కె. రాయుడు మనుమరాలు శ్రీ ఫ్రాన్సిస్‌కు గత బుధవారంనాడు సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీ చర్చిలో క్రైస్తవాచారంగా వివాహ మహోత్సవం జరిగింది.

194 మంది బెస్తలకు నైలాన్ నూలు పంపిణీ

రణస్థలం సమితి గ్రామంలో కోపరేటివ్ బ్యాంకి కృషి

("ఆంధ్రజ్యోతి" వరదాది)

శ్రీకాకుళం. ఫిబ్రవరి 10—శ్రీకాకుళం జిల్లారణస్థలంవందాయతీ పరిధిలోని జాలరి కొయ్యంగ్రామానికి చెందిన 194 మంది బెస్తలకు నన్నకారు రైతుల అభివృద్ధి ఎజెన్సీ సంస్థ సహకారంక్రింద వలలు తయారు చేసుకొనడానికి. 97 యూనిట్లకు(వలలు)సరిపడ్డుతుంది చేసుకొనడానికి 1.53 350రూపాయల ఖర్చుతో నైలాన్ నూలుకు సరఫరా చేశారు. వలలు అల్లుకొనడానికి అయ్యే ఖర్చులు. తెప్పల ఖర్చులకుకూడామంజూరు చేయడం జరిగింది.

విజయనగరం కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి పెట్టుబడిని ఋణం ఇవ్వగా దానికి నన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ 38400 రూపాయల మొత్తాన్ని సబ్సిడీగా ఇచ్చింది.

ఈ ప్రయోజనం పొందిన జాలర్లు జాలరి కొత్తపాలెం. బాలిపేట మోసుబాలిపేట. గిన్నిబాలిపేట గ్రామాల బెస్తల సహకార సంఘపరిధిలో.

బెస్తలకు నైలాన్ నూలు పంపిణీ చేయడానికై ఇటీవల జరిగిన పథకం నన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ సంస్థ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ కె. ఎస్. శర్మ అధ్యక్షత వహిస్తూ శ్రీకాకుళం జిల్లాకు తూర్పుగా వున్న కొస్తా ప్రాంతంలో బెస్తలలో జాలాలుంచి ఇక్కడివే వున్నారని అన్నారు.

బెస్తలకు ఆర్థిక సహాయం చేయవలసిందని వారి తరపున ఎదురుత్తవు విజయనగరం కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకిని. సైతబ్యాంకు శ్రీకాకుళంలాంటి కోరిందని. వాటిమంచి అందిన ఋణాల మొత్తాలను 15 గ్రామాలలోని బెస్తలకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

తీసుకున్న ఋణాలను సకాలంలో బ్యాంకులకు తిరిగి చెల్లించాలని శ్రీకృష్ణ బెస్తలకు విజ్ఞప్తి చేశారు. ఆ విధంగా జరిగితే బ్యాంకులు లేనల అర్థిక అవసరాలను గమనించడానికి ముందుకు వస్తాయని అన్నారు.

బెస్తల గ్రామాలను కలుపుతూ లింక్ రోడ్డును నిర్మించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఈ రోడ్డు నిర్మాణంవల్ల బెస్తలకు కలిగే ప్రయోజనాల గురించి ఆయన వివరించారు.

తరువాత పరిలో విజయనగరం కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షులు శ్రీ పి. ఎస్. ఎన్. రాజు బెస్తలకు నైలాన్‌నూలును పంపిణీకి రోప్పు పంపిణీ చేసారు మూడురోజులలో ఋణాలు మంజూరు అయ్యేటట్టు చూస్తానని ఇప్పుడు జిల్లాలోని బెస్తలకు యిచ్చిన 5 లక్షల రూపాయల మొత్తాన్ని అవసరాన్నిబట్టి వచ్చే సంవత్సరానికి 8 లక్షలకు పెంచడం జరుగుతుందని అన్నారు.

మత్స్య పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎస్. ఎన్. డి. ఈశ్వరరాజు మాట్లాడుతూ వలలు అల్లుకొనడానికి యిచ్చిన నైలాను నూలు వృధా కాకుండా పుంచేటట్టు చూడవలసిందని బెస్తలకు సలహాయిచ్చారు. శ్రీకాకుళంలో 40 మైళ్ళ మేరదున్న కొస్తా ప్రాంతంలోని 38 బెస్త గ్రామాలకు 20 బెస్తల సహకార సంఘాల ప్రాతినిధ్యం వహిస్తున్నాయని ఆయన చెప్పారు.

సివిల్ సప్లయిస్ శాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ ఎస్. బాలకృష్ణమూర్తి బెస్తలకు వుద్దేశించడిన ఈ పథకం గురించి వివరించారు.

మెరైన్ ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటి

శ్రీకాకుళం జిల్లాలో కళింగపట్నం పట్టణానికి ఒక కొస్తాగ్రామంగా వున్న బందరువానిపేటలో మెరైన్ ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటిని ఏర్పాటు చేశారు.

శ్రీకాకుళం నన్నకారు రైతుల అభివృద్ధి సంస్థకు గుర్తింపుపొందిన 400 మంది ఈ సంఘ సభ్యులుగా సమావేశమయ్యారు.

బెస్తల అవసరాలను గుర్తించుటకై సైట్ బ్యాంకి శ్రీకాకుళంశాఖ (వ్యవసాయాభివృద్ధి విభాగం) ఈ సొసైటికి మూడులక్షల 54 వేల రూపాయల మొత్తాన్ని ఋణం మంజూరు చేయగా శ్రీకాకుళం ఏస్. ఎస్ డి.ఎ. లక్ష 18 వేల రూపాయల మేరకు సబ్సిడి మంజూరు చేసింది.

శ్రీకాకుళం కలెక్టర్. శ్రీటి. మునివెంకటన్న గతనెల 29 వ మెరైన్ ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటి సభ్యులకు నైలాన్ నూలు మొదలైన సరంజామా పంపిణీ చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు ఎస్. ఎస్ డి. ఎ. ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ కె. ఎస్. శర్మ అధ్యక్షత వహించారు.

కలెక్టరు శ్రీ మునివెంకటన్న బందరువానిపేట గ్రామంలో మెరైన్ ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటి భవనానికి శంకుస్థాపన చేశారు.అక్కడ ఒక చెరువుకాణం ఏర్పాటు చేయాలని అయన అధికారులకు ఉద్బోధించారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్.ఎస్. డి. ఈశ్వరరాజు మాట్లాడుతూ కళింగపట్నం తొట్టపంచి బందరువానిపేట గ్రామాన్ని కలుపుతూ ఉప్పుగడ్డపై బ్రిడ్జి నిర్మించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలిపుచేశారు.

స్టేట్ బ్యాంకి అధికారులు శ్రీయుతులు పి. వి. సత్యనారాయణమూర్తి. ఎస్. వి. ఎస్. సత్యనారాయణరావు కూడా మాట్లాడారు.

సరసన్నపేటలో మందినీటి కొరత

సరసన్నపేట నీటిపరఫరా కార్యాచరణ పథకం కార్యదర్శి శ్రీ టి. దాస్తి శ్రీకాకుళం జిల్లా పీపుల్స్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. వి. పాత్రుతిరం ఇటీవల శ్రీకాకుళం జిల్లా కలెక్టరును కలుసుకొని సరసన్నపేట పౌరులు ఎదుర్కొంటున్న మంచినీటి కొరత గురించి వివరించే వరిపిసి పెడుగు నిర్మాణానికి ప్రభుత్వం సత్వర తర్యలు తీసుకునేటట్టు చూడాలని కోరారు.

ఎలక్ట్రిక్ మోటార్లతో సహా అదుగొట్టువారులు నిర్మించాలని వారు కోరారు.

శ్రీకాకుళంలో వైద్యాధికారుల సభ

ఇటీవల ఇక్కడి జిల్లాపరిషత్తు హాలులో జరిగిన జిల్లా వైద్యాధికారుల సమావేశంలో కుటుంబ నియంత్రణశాఖ డిప్యూటీ డైరక్టరు శ్రీ ఎస్ వెంకట్రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 19 3-74 లో కుటుంబ నియంత్రణ పథకం అమలు సందర్భంగా 20 వేల నెట్టెడేషన్లు పూర్తి చేయడానికై శ్రీకాకుళం. విశాఖపట్నం. చిత్తూరులను ఎన్నిక చేసినట్టు తెలియచేశారు.

ఈనెల 15 వ తేదీనుంచి వచ్చే నెల 31 వ తేదీ వరకు ఈ జిల్లాలో 10 వేల ట్యూబెక్టమీలు పూర్తిచేయడానికి ఏర్పాట్లు జరిగినట్టు ఆయన చెప్పారు.

పథకం శ్రీకాకుళం జిల్లా కలెక్టరు శ్రీటి. మునివెంకటన్న అధ్యక్షత వహిస్తూ కుటుంబ నియంత్రణ పథకం లక్ష్యాలు. ఆశయాలను వివరించి వాటిపట్ల ప్రజలకు. వైద్యాధికారులకు కలిగే ఏమోహనాలను వివరించారు.

పథకం శ్రీ వి. వి. సత్యనారాయణమూర్తి మాట్లాడారు.

మాస్ ఎడ్యుకేషన్. ఇన్ సర్వీసెస్ అడ్వైజర్ శ్రీ కె కొండలరావు వందన సమర్పణం చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో సివిల్ సప్లయిస్ కమిషనర్ కార్యక్రమం

రాష్ట్ర సివిల్ సప్లైస్ శాఖ కమిషనర్. రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఇ. వి. రామిరెడ్డిని శ్రీకాకుళం జిల్లాలోని మిల్లర్లు ఇటీవల ఇక్కడి కలుసుకొని తమ ఇబ్బందులను వివరించగా వాటిని ఆయన సావధానంగా విన్నారు.

తరువాత ఆయన ఆహార కార్పొరేషన్ సీనియర్ రీజనల్ మేనేజర్ బ్రిగేడియర్ పయోడ్‌తో మిల్లర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు. సమస్యల గురించి చర్చించారు.

ఈ చర్చల అనంతరం బ్రిగేడియరీ సయోద్ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ. శ్రీకాకుళం జిల్లాలో లెవీధాన్యం సేకరణ కార్యక్రమం ఆశించ ప్రదం కాగలదని అన్నారు

సివిల్ సప్లయిస్ శాఖ కమిషనర్ శ్రీ రామిరెడ్డి సరసన్నపేట. పీపుల్స్ తాలూకాలలో దుర్భిక్షానికి లోనైన గ్రామాలను సందర్శించి. అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

ఇరిగేషన్ బావులను పూడికలు తీసి లోతుచేసే కార్యక్రమాన్ని చేపట్టుట మరమ్మతులకు క్రమదాసంద్వారా పూర్తిచేయుచలసిందిగా. ఆయా గ్రామాల ప్రజలకు సూచించారు. తరువాత ఆయన ఇక్కడికి సమీపాన వున్న బుడుమూరు గ్రామానికి వెళ్ళి సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీక్రింద పరఫరాచేయబడిన మిర్చి గేదెలను తనిఖీ చేశారు.

శ్రీకాకుళం కలెక్టర్ శ్రీ టి. మునివెంకట్రయ్య. ఎస్. ఎస్ డి. ఎ. ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ కె ఎస్. శర్మ. సివిల్ సప్లయిస్ కమిషనర్ వెంట వుండి పర్యటనలో వాల్గొన్నారు.

పొదుపు ఉద్యమం

శ్రీకాకుళం కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఏర్పాటుచేసిన పొదుపు సహాయం. పరస్పర సహాయం. మాస కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తూ. పిల్లల పెండ్లిళ్ళకు పెద్దలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను గురించి వివరిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం తప్పనిసరిగా కొంత డబ్బును దాచిపెట్టడం అవసరం అని అన్నారు. డబ్బు దాచిపెట్టడానికి సెక్యూరిటీ పర్టిఫికెట్ స్కీము. పోస్టల్ డివాజిట్ స్కీమ్ దోహదంచేస్తాయని అన్నారు. డబ్బు పొదుపుచేసి దానిని సెంట్రల్ బ్యాంకులో డిపాజిట్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ.వి. కోటిరెడ్డి సహకార ఉద్యమం లక్ష్యాల గురించి ప్రస్తావించారు.

ఇప్పుడు దేశంలోని సహకార సంఘాలలో రాజకీయాలు ప్రవేశించాయని అన్నారు.

తొలుత సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ ఎం. వి. మాధవరావు ఆతిథులకు స్వాగతం చెప్పిన సహకార సంస్థల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించారు.

సభకు జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ శ్రీ ఎస్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

రాజమండ్రిలోని గవర్నమెంటు కాలేజి విద్యార్థుల సమ్మె

కోర్కెల దినం సందర్భంగా

రాజమండ్రి. ఫిబ్రవరి 10— స్థానిక గవర్నమెంటు కాలేజి ఎలు వాయం కళాశాల విద్యార్థులు మొన్న కోర్కెల దినం జరిపారు. ఈ సందర్భంలో వారు తరిగతులకు హాజరుకాలేదు

ఆంధ్ర ప్రాంతంలో కేంద్ర విశ్వవిద్యాలయం నెలకొల్పాలని కోరుతూ ఆందోళన జరపాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థుల సంఘం ఇచ్చినపిలుపుమేరకు ఈ కార్యక్రమం జరిపారు.

బి.ఎస్.సి. రెండవ సంవత్సరం విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగించాలని జిల్లాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు పరీక్షలకు దర్యాప్తు చేయాలని విద్యార్థులు తమ కోర్క

కొత్త ఏజెంటు

"ఆంధ్రజ్యోతి" దినపత్రిక వార పత్రికలను వారి స్వంత బాధ్యతలపై విక్రయించుటకు ఈ క్రింది వారిని మా న్యూస్ పేపర్లుగా నియమించటమైనది

7-2-74 నుంచి

యం. మధుకరరెడ్డి
తిరుపతి — చిత్తూరు జిల్లా

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి" విజయవాడ — 10.

తంతి-తపాలా శాఖ

ఈ క్రింద వివరించిన పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్, (స్థిరులు) హెచ్. నెం. 3-4-847, బరకత్ పురా, హైదరాబాదు-500027 వారిచే టెండరు వేయబడి అయితము రేటు పర్సంటేజ్ కాంట్రాక్టు ది 16-2-74 తేదీసా. 3 గంటలోగా జేయవలె కొరకబడుచున్నవి. వాటిని అదే రోజు సా॥ 3-30 గంటలకు తెరువబడును.

1. భద్రాచలం (ఖమ్మంజిల్లా)వద్ద టెలిఫోన్ ఎక్స్చేంజి బిల్డింగ్ నిర్మాణము అంచనా విలువ రు. 74,073/-, ఎర్నెస్టు మనీ రు. 1852/-. కాలపరిమితి 8 నెలలు.
2. ఆదిలాబాదు (ఆదిలాబాదు) వద్ద కాకియర్ రిసీవర్ స్టేషన్ బిల్డింగ్ లోపల, వెలుపల భాగ నిర్మాణము. అంచనా విలువ రు. 1,49,830/-. ఎర్నెస్టు మనీ రు. 3,740/-. కాలపరిమితి 11 నెలలు.

టెండరులు మరియు షెడ్యూలు ఫారములను అయితము 1 కు రు. 5/-. అయితము 2 కు రు. 10/-. (తిరిగి వాపసు చేయబడదు) ఆఫీసు పనివేళలు కాలములో చెల్లించి పొంద వచ్చును. మరియు అమలులోవున్న బిడ్డింగ్ నిబంధనలు పరిపత్రికలు మరియు ఎన్ఐటిలు (టెండరు) రు. 15-2-74 తేదీ సాయంత్రం 3 గంటలవరకు దాఖలు పర్చి ఎన్. టి. పి. పొందవచ్చును. వివరములకు రు. 6-2-74 లేదా 13-2-74 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును

davp. 710(988,73.

ఉచితం! బహుమతి

ఫిలిప్స్ ట్రాన్సిస్టర్
(బహదూర్ డీలక్స్ II)
బహుమతి స్కీము

మెడిమిక్స్ ఔషధ సబ్బు
తయారుచేయువారినుండి

వివరములకు మా డీలర్స్ ద్వారా విచారింపుడు

CHOLAYIL PHARMACEUTICALS
1 Palayakata St Madras 600023

AB
ఆంధ్రా బ్యాంక్

నేడే ప్రారంభం

1. హైదరీగూడ (హైదరాబాద్)
2. మా ఖైరతాబాద్ బ్రాంచిపై ఆధారపడి దక్షిణ భారత హిందీ ప్రచార సభ, ఖైరతాబాద్, హైదరాబాద్‌లో ఎక్స్‌టన్షన్ కౌంటర్.
3. ఏలూరులోని రామచంద్రరావుపేట బ్రాంచిపై ఆధారపడి డా॥ సి. ఆర్. రెడ్డి కాలేజీ, ఏలూరులో ఎక్స్‌టన్షన్ కౌంటర్.
4. పట్నం బజారు (గుంటూరు పట్టణం)
5. మహబూబాబాద్ (వరంగల్ జిల్లా)
6. కాకరపర్రు (పశ్చిమ గోదావరి జిల్లా)
7. గంగావతి (రాయచూర్ జిల్లా — కర్నాటక రాష్ట్రం)

భారతదేశంలో 312 బ్రాంచీలలోను, 274 బ్రాంచీలు ఆంధ్రప్రదేశ్‌లో కలవు.

THE ANDHRA BANK LTD
ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు :
సుల్తాన్ బజార్ — హైదరాబాద్

యం. పి. సుబ్బారావు, జనరల్ మేనేజరు
కె. కె. నారాయణ్, చైర్మన్

కొలంబో క్రికెట్ టెస్టు

121 పరుగులకు శ్రీ లంకజట్టు ఆలౌట్

కొలంబో, ఫిబ్రవరి 10— ఇండియా-శ్రీలంకలమధ్య జరుగుతున్న రెండవ అనధికార క్రికెటు టెస్టుమ్యాచ్‌లో శ్రీలంక మొదటి ఇన్నింగ్సులో 121 పరుగులకే కుప్పకూలింది.

భారత జట్టు మొదటి ఇన్నింగ్సు స్కోరు కంటె ఇది 228 పరుగులు తక్కువ కావడంతో శ్రీలంక జట్టు "ఫాలో ఆన్" కావలసి వచ్చింది.

ఈ జట్టు లంచ్ విరామ సమయానికి ఒక వికెట్ నష్టానికి 17 పరుగులు చేసింది.

భారతీయ క్రికెట్ అభిమాని మదన్ లాల్, పాల్గొంకరీలు నేడు నాల్గవ శ్రీలంక వికెట్లను నష్టపరిచారు.

అశోక్ అమృత్‌రాజ్ ఫైనల్స్‌కు చేరిక

కర్నూలు, ఫిబ్రవరి 10— ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఇండియా జూనియర్ ఛాంపియన్ అశోక్ అమృత్‌రాజ్ నేడు ఫైనల్‌కు చేరాడు.

అయన పురుషుల సింగిల్స్‌లో తమిళనాడుకు చెందిన రాయప్పను 6-2, 3-6, 6-3 తేడాతో ఓడించాడు.

ఇప్పుడు అశోక్ అమృతరాజ్, ఎస్. పి. మిశ్రాల మధ్య ఫైనల్స్ పోటీ జరుగవలసి వుంది.

ప్రఖ్యాత సినీ నటుడు శ్రీ పహారీ సన్యాల్ మృతి

కలకత్తా, ఫిబ్రవరి 10— ప్రఖ్యాత సినీ నటుడు, పంగీతకారుడు శ్రీ పహారీ సన్యాల్ నేటి ఉదయం గుండెపోటుతో మరణించారు.

కుండిన్‌లాల్ సైగల్‌తోపాటు 1930 ప్రాంతాలలో తనదైన మాధుర్యంతో ప్రముఖ నటుడుగా శ్రీ సన్యాల్ పేరుపొందాడు.

శ్రీ సన్యాల్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు కుమారుడు వున్నారు

ఒరిస్సా ఎన్నికల రంగంలో 11 మంది జర్నలిస్టులు

కటక్, ఫిబ్రవరి 10— ఒరిస్సా ఎన్నికల రంగంలో 11 మంది జర్నలిస్టులు వున్నారు.

మాజీమంత్రి "డెయిలీ న్యూస్" సంపాదకుడు అయిన రాధానాథ్‌రథ్ అర్ గ్రామ్ స్థానంలో కాంగ్రెసు వర్గంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నాడు.

మాతృభూమి సంపాదకుడు వి. చిత్రానాథ్‌రథ్ కాంగ్రెసు అభ్యర్థిగా కటక్ నుంచి పోటీ చేస్తున్నాడు.

మాజీ ముఖ్యమంత్రి, దుంకార అనే సాహిత్య మాస పత్రిక సంపాదకుడు అయిన డాక్టరు హరేకృష్ణ మహతాబ్ ఉత్కళ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్నాడు.

మాజీ మంత్రి, డగారో సంపాదకుడు శ్రీ విశ్వానంద మహాపాత్ర జనతా కాంగ్రెసు అభ్యర్థిగా భద్రహా నుంచి పోటీచేస్తున్నాడు.

సమాజ్‌వాది అనే కాంగ్రెసు వార పత్రిక సంపాదకుడాయిన శ్రీమతి నందినీ సత్పథి కూడా పోటీ చేస్తున్నారు.

"స్వరాజ్య" దినపత్రిక సంపాదకుడు హరిప్రసాద్ మహాపాత్ర స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

"సామ్యవాది" పత్రపత్రిక సంపాదకుడు శ్రీ బనమాలీదాస్ విలిగిరి విడియా జకవర్గంనుంచి మార్క్సిస్టు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

"ఒరిస్సా దేశ్" సంపాదకుడు శ్రీ ఎస్. సి. లుక్త ఇండిపెండెంట్‌గాను "యుగవాణి" సంపాదకుడు శ్రీ రమణాథ్ పట్నాయక్ కాంగ్రెసు అభ్యర్థిగాను, "రాజధాని సమాచార్" సంపాదకుడు శ్రీ తుదుమోహన్ తి ఇండిపెండెంట్‌గాను పోటీ చేస్తున్నారు.

శ్రీకాశవాణి

మంగళవారం, ఫిబ్రవరి 12

విజయవాడ

ఉ॥ 7-15 ఎ. కె. సి. నటరాజన్ : కారి నెట్. 8-20 అరిపిరాల సత్యనారాయణ మూర్తి : వయొలిన్. మ॥ 1-10 ఎవిడి ఎంటలు 1-20 చిత్రతరంగిణి. 1-30 వారతలు అంబ పాత్ర—వసంగం! ఎం. సుబ్బలక్ష్మి. సా॥ 5-55 సుబ్రహ్మణ్యం. 6-05 ప్రాంతీయవార్తలు. 6-15 స్థానిక ప్రకటనలు 6-20 లలిత సంగీతం. 6-30 పురాణ కాలక్షేపం. 6-45 కబుర్లు. 6-55 నేటి సమాచారం. 7-00 రామాయణ. 7-45 యువవాణి. 8-00 రేలంగి కొరికిన చేప. నాటిక—కథాక మూలం : రాధా మనోహరం. రేడియో అనుసరణ : ద్విభాష్యం రాజేశ్వరావు. 9-15 న్యూటైట్. 9-30 ఆంగ్లంలో జాతీయ కార్యక్రమం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-15 ఎం. వెణుగోపాలి : నాదస్వరం. 7-45 చిత్రసీమ. మ॥ 11-45 ఉన్నత పాఠశాలకు అప్పాజి నాటిక. రచన. సుసీల్‌కుమార్. సా॥ 7-15 వరి పంట—పాలన వేద్య పద్ధతులు. పి. వై. చింతాగణేశ్ పరిపుడుం. 8-30 మధురై మణి అయ్యర్. 9-15 లలిత సంగీతం. 9-45 పిక్చర్ట్యూన్సు. 10-00 మారెళ్ళ కేశవరావు : వయొలిన్. యెల్లా వెంకటేశ్వరరావు : మృదంగం.

హైదరాబాద్—బి

ఉ॥ 7-20 డాక్టరు కె. జి. కర్మతో ఇంటర్వ్యూ. 7-30 పిల్లలగానే. 7-50 విద్యార్థి లోకం. 8-10 హిందూస్థానీ సంగీతం. 8-25 చిత్రసీమ. 9-00 మాటిక్ వర్మ. కృష్ణారావు శంకరి పండిట్. సా॥ 5-30 కర్ణాటక సంగీతం. 6-10 రంగుల తెర. 7-50 క్రీడాలోకం. 8-05 కావ్యసుధ : ఋతుసంహార్ కావ్యపీఠం—కాళిదాసు కావ్యాలంకార్. 8-35 సుగం సంగీతం. 9-00 మాళవికా కానన : గాత్రం.

మద్రాస్—ఎ

ఉ॥ 6-35 చిట్టిబాబు: వీణ. 7-25 అర్. భానుమతి. ఎస్. రాజం. 7-45 ఎ.ఎల్. చెలాగాత్రం. మ॥ 12-04 టి కె పద్మనాభన్: వయొలిన్. 12-50 సంగీతమంజరి: వాతాపి సుబ్రహ్మణ్యం. నాగి నటరాజన్. 1-30 చిత్రగానం. 3-04 వి అర్. గజలక్ష్మి. సా॥ 5-04 టి ఎస్. వెంబుఅయ్యర్: గాత్రం. 8-04 రాగం. తానం-పల్లవి. 8-45 పట్టాభి నమీత: ఆంగ్లం. 9-15 ఎ.వి. కోమల. టి కె. రామచంద్రన్. టి కె కళ. నెల్లై ఎస్. రాజం.

మద్రాస్—బి

ఉ॥ 7-45 ఉమవి శాస్త్రి. సా॥ 6-00 సాంఘిక సంగీతం. 6-30 మన ఎగ్మతి వ్యాపారాభివృద్ధి: ప్రసంగం: ఎం.కె రాజు.

తణుకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఫల పుష్ప ప్రదర్శనకు దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

అలీనదేశాలలో చీలికకు అగ్రరాజ్యాల యత్నం

ప్రధాని ఇందిరాగాంధి నిశిత విమర్శ

భువనేశ్వర్, ఫిబ్రవరి 10— అలీన దేశాలు ఆర్థికంగా ఇరోగతి సాధించకుండ నివారించడానికి అలీన దేశాలలో చీలికకు కొన్ని అగ్రరాజ్యాలు యత్నిస్తున్నవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విన్నవించారు.

ఇక్కడకు 160 కిలోమీటర్ల దూరంలో వున్న జరింపురంలో ఒక పెద్దబహిరంగసభలో ప్రసంగిస్తూ అలీన దేశాలు ప్రదర్శించిన సమైక్యతను విచ్ఛిన్నం చేయడానికి కొన్ని అగ్రరాజ్యాలు ప్రయత్నిస్తున్నవని ప్రధాని అన్నారు. వర్ధమాన దేశాలు పురోగమించడం కొన్ని అగ్రరాజ్యాలకు ఇష్టంలేదు. అందువల్ల అలీన దేశాలను విభజించడానికి వారు యత్నిస్తున్నారని ఆమె అన్నారు.

ఇండియా విదేశాల విధానం ఏ విదేశం ప్రభావానికి లోనుకాలేదని, అలీన విధానాన్ని కొనసాగించగలదనికూడా శ్రీమతి గాంధి చెప్పారు.

సమాజంలో అసమానతలను తొలగించడానికి కాంగ్రెసు పార్టీ సోషలిస్టు విధానాలను అవలంబిస్తున్నదని. ఇది కొన్ని సంస్థ దేశాలకు బాధాకరంగా వున్నదని ఆమె చెప్పారు.

అబేధిరంగా మనదేశంలో కూడా కొన్ని స్వార్థపరవర్గాలవారు కాంగ్రెసుపార్టీ విధానాలను చూసి భయపడుతున్నారని ప్రధాని విమర్శించారు.

మాజీ సంస్థానాధీశుల ప్రత్యేక హక్కులను రద్దుచేయడం గురించి ఎస్తానూ మహారాజులు సామాన్య మానవులకి సేవ చేయడానికి అవకాశం కల్పించాలని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

మొదటి నాలు ప్రణాళికలలోను పైదాన ప్రాంతాలతోపాటు గిరిజన, తదితర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రయత్నం జరిగినదని ఆమె చెప్పారు. అందువల్ల ప్రభుత్వం ఇప్పుడు వెనుకబడిన కొండ ప్రాంతాల అర్థిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించగలదని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు.

ప్రతిపక్షాలపై ప్రధాని విమర్శ

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి యూపి. లో జరిగిన ఎన్నికల సభలలో ప్రసంగిస్తూ దేశాభ్యుదయం కంటే స్వార్థ పర్యలను, అధికారాన్ని రెచ్చగొట్టడానికి కొన్ని ప్రతిపక్షాలు ఒక పథకం ప్రకారం పని చేస్తున్నాయని విమర్శించారు

కేంద్రంలో ప్రభుత్వాన్ని బలహీనపరచాలని, పోషలిజంపై పు పు లొగతి పి విరోధించాలన్న సంకల్పంతో ప్రతిపక్షాలు అధికారాన్ని రెచ్చగొడుతున్నవని ఆమె అన్నారు.

దారిద్ర్య నిర్మూలనకు ప్రజలు సంఘటితంగా పోరాడాలని ఆమె ఉద్బోధించారు.

ధరల పెరుగుదల. నిత్యావసర వస్తువుల కొరత గురించి ప్రస్తావిస్తూ ఇది ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న విషయమని శ్రీమతి గాంధి చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి ప్రజలు సమైక్యంగా నిలబడవలసిన సమయం ఆసన్నమైనదని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఒరిస్సాలో అయిదుచోట్ల ఎన్నికల ప్రచార సభలలో ప్రసంగించారు.

"ఎన్నికల ఫలితాలపై జోస్యం చెప్పజాలను

ఒరిస్సా మధ్యంతరం ఎన్నికల ఫలితాల గురించి తాను జోస్యం చెప్పజాలనని ప్రధాని ఇందిరా గాంధి పశ్చిమ బెంగాల్‌లో మజ్నూపూర్‌లో చెప్పారు.

గౌహతిలోని నిన్న మిజోస్ హిల్ వచ్చినప్పుడు విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులుచెబుతూ ఒరిస్సా ప్రజలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనగలరని అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో జరగబోయే మూడు ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను బలపరచరాదని కమ్యూనిస్టుపార్టీ చేసిన నిర్ణయం గురించి ప్రశ్నించగా అక్కడివున్న రాష్ట్ర కాంగ్రెసు నాయకులను చూసి ఈ ప్రశ్న వారినే అడగవలసిందిగా ప్రధాని కోరారు.

నైతిక వ్యవహారాలు మినహా వలిక లలో వేడి అ ... వార్తలపైన ఉపఎన్నికల్లో అంకితం తొలగించినట్టు కయిరో ...

ఖమ్మంలో మూడు రోజులపాటు జరిగే విద్యా సదస్సు

ఫిబ్రవరి 15 న ముఖ్యమంత్రిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10— ఖమ్మంలో మూడు రోజులపాటు జరిగే విద్యా సదస్సు, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 15 న ప్రారంభిస్తారు

ఆ రోజు సాయంకాలం నాలుగు గంటలకు రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు సదస్సు ప్రారంభోపన్యాసం చేస్తారు. సదస్సులో ఇంకా రాష్ట్రమంత్రులు శ్రీ జె. పొక్కారావు, శ్రీ కె రాజమల్లు, శ్రీ జి. రాజారాం ప్రసంగిస్తారు.

ఈ సమావేశంలో చర్చించే అంశాలలో "మార్పుకు పరికరంగా విద్య" అనే అంశం పై పెక్కు విషయాలు వున్నాయి. అలాగే ఉపాధ్యాయుని కర్తవ్యం గురించి కూడా చర్చ జరుగుతుంది.

ఒక నెమన్ పూర్తిగా విద్యాభివృద్ధి, ఇంటర్నేషనల్ కమిషన్‌కు చెందిన యునెస్కో రిపోర్టుపై చర్చకు కేటాయించారు.

ప్రముఖ విద్యావేత్తలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పశువిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. వాయ్. ఖాజహబ్‌లాల్ స్త్రీహక్కు కాలేజ పశువిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ టి ఆర్. దాస్. ఉస్మానియా పశువిద్యాలయం నాయుడు. కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ వి. వి. రాజగోపాల్, పంచాయతీరాజ్ కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రన్ సదస్సులో పాల్గొంటున్నారు.

యునెస్కో నివేదికపై డాక్టరు వి. లక్ష్మన్న, శ్రీ డి పంగయ్యేశ్వరరావు, శ్రీ టి. వి. నారాయణ పత్రాలు సమర్పిస్తారు.

పెక్కు సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, శ్రీ పంకీదేవీ, శ్రీ కె రాజయ్యల చిత్రకళా ప్రదర్శనలు, విద్యా బోధక సాధనాల ప్రదర్శనలు జరుగుతాయి. శ్రీ పేరెళ్ళ వేణుమాధవ్ మిమిక్రీ ప్రత్యేక ఆకర్షణ

కవి సమ్మేళనంలో "అభినవ భోజుడు" శ్రీ బానమాలై పట్టాభిరాములు అధ్యక్షత వహించి అలంకరిస్తారు.

టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎ. శ్యామసుందరరావు నేటి ఉదయం ఈ విషయాలు ఎం. ఎల్. సి. ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు. ఆహ్వానసంఘం అధ్యక్షుడు, ఎం. ఎల్. సి శ్రీ పి. రామచంద్రం ఆధ్వర్యాన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్టు ఆయన చెప్పారు.

స్టూవర్టుపురం వాసులకు పునరావాసం సమస్య

అధికార, అనధికారులతో ముఖ్యమంత్రి చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 10— స్టూవర్టుపురం కాలనీవాసులకు పునరావాసం కల్పించి, వలసపోయేటు కార్యక్రమాలను ప్రభుత్వం కల్పించనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న ఇక్కడి చెప్పారు.

ఇందుకు ఇప్పటికే 30 వేలరూపాయలు మంజూరుచేసినట్టు ఆయన తెలియచేశారు. అక్కడి కాలనీ వాసులు తాము ఇక నేరాలు చేయబోమని హామీ యిచ్చినట్టు ముఖ్యమంత్రి వివరించారు.

అంతకుముందు ఈ సమస్యపై రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అబ్దుల్ వలాంఖాన్‌లతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. ఈ చర్చలలో గుంటూరు ఎస్. పి. శ్రీ ఎం.వి. భాస్కర్, పర్యాటకాధికారి నాయకుడు శ్రీ గోరా, శ్రీ లవణం, శ్రీమతి హేమలతా లవణం, గుంటూరుజిల్లా కలెక్టర్ శ్రీ కె చంద్రయ్య కూడా పాల్గొన్నారు.

సూరత్ వద్ద విద్యార్థులపై గ్రామస్థుల దాడి : ముగ్గురి మృతి

సూరత్, ఫిబ్రవరి 10— ఇక్కడకు సమీపంలోని మాన్మా గ్రామస్థులు విద్యార్థులను కొట్టి కాల్చడంతో నలుగురు ముగ్గురు విద్యార్థులు మరణించినట్లు తెలుస్తున్నది. మొన్న సాయంత్రం జరిగిన ఈ సంఘటనలో ఒక యువతితో సహా 16 మంది గాయపడినట్లు పోలీసులు చెప్పారు

మరి ఏడుగురు కాలేజి విద్యార్థులు కూడా కాల్చడంలో కొట్టుకొని పోయినట్లు ఇక్కడకు అనధికారవార్తలు వస్తున్నాయి.

బల్సాడ్ అర్ట్సు కాలేజికి చెందిన కొంతమంది విద్యార్థులు, కాథోర్ మహిళా మండలికి చెందిన యువతులు స్థానిక కానవద్యుడు శ్రీ చిత్రాలాయి పటేల్ ఇంటికి వెళ్ళి అంబేదీ పర్యత్సవానికి రాజీనామా చేయవలసిందిగా ఆయనను ఒప్పించారు. 28 వ తేదీలోగా తన పర్యత్సానికి రాజీనామా చేయగలనని శ్రీ పటేల్ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీని తీసుకొని తిరిగి వస్తుండగా గ్రామస్థులు వారిపై దాడి చేశారు. శ్రీలను కూడా తీవ్రంగా కొట్టారు. విద్యార్థులపై దాడి చేసినప్పుడు ఒక రిక్షా రవాణా వస్తు ఇనుపపై రాళ్ళు రువ్వారు. పోలీసులు లాఠీఛార్జీ జరిపి తరాత గుంపు చెదిరిపోయింది.

ఈ సంఘటనపై న్యాయవిచారణ జరగాలని డాక్టర్ అమిల్ దేశాయి కోరారు.

ప్రభుత్వంతో జూనియర్ డాక్టర్ల చర్చలు విఫలం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— మెడికల్ కాలేజీలలో జూనియర్ రెసిడెంట్లు, డిమాన్‌స్ట్రేటర్లకు ఒకే స్థాయి ఇవ్వాలని కోరిన వలిగంగా జూనియర్ డాక్టర్ల ప్రతినిధులతో ఆరోగ్య మంత్రి జరిపిన చర్చలు విఫలమయినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ నేడు వివరించింది.

మొదటి రోజు చర్చలలో రిజిస్ట్రార్లను మాత్రమే డిమాన్‌స్ట్రేటర్లతో సమానంగా చూడాలని అనగలం తరించింది పెరేవేసిన ఆరోగ్య మంత్రి శ్రీ వాసిన లేఖను జవాబుగా తెలియజేశారు.

రాజధానిలో వైద్య విద్యార్థులు అందరి సమ్మె

వైద్య శాస్త్రం భారతీయ సంస్థలలో అందర్ గ్రాడ్యుయేట్ల పరవధిక సమ్మె నిన్న ప్రారంభిందడంతో. రాజధానిలో రెండు వేలమంది వైద్య విద్యార్థులు సమ్మె చేసినట్లయింది.

నౌకాదళం పోటీకి ఫ్రాన్స్ సమాయత్తం

హిందూ మహాసముద్రంలో తన బలాన్ని పెంచడానికి పారిస్ ప్రయత్నాలు

పారిస్ ఫిబ్రవరి 10 — హిందూ మహాసముద్ర ప్రాంతంలో కొన్ని విదేశ నౌకాదళాల కార్యకలాపాలు పునరుద్ధరించిన దృష్ట్యా అక్కడ తన నౌకాదళాన్ని శక్తిమంతం చేయడానికి ఫ్రాన్స్ సంకల్పించినట్లు నౌకాదళం పత్రిక "బ్లూ కాలర్స్" ప్రకటించింది.

ఆఫ్రికా ఖండం అగ్రభాగానవున్న తన వలస ప్రాంతమైన ఫ్రెంచి నౌకాదళ స్థావరాన్ని పటిష్ఠంచేయడానికి ఇటీవల తీసుకున్న చర్యలను కొనసాగించడానికి ఫ్రాన్స్ సంకల్పించింది. ఈ వలస ప్రాంతానికి డిటాచి రాజధానిగావుంది అదిపేవుపట్టణం.

ఇటీవల తన 26,000 టన్నుల ఆయిల్ టాంకర్ "ఫారెంట్"ను హిందూ మహాసముద్ర ప్రాంతంలో సంచరించే నౌకాదళ ప్రధాన కేంద్రంగా మార్చడానికి ఫ్రాన్స్ ఏర్పాట్లుజరిపినట్లు ఈ వార పత్రిక వెల్లడించింది.

ఈ మార్పు పరిణామంగా ఫ్రెంచియన్ అధికారం మంచి అంటార్కిటిక్ వరకు విస్తరించిన ప్రాంతంలో తమ నౌకాదళం కార్యకలాపాలను సమన్వయపరచడానికి రియర్-అడ్మిరల్ షెయిబర్‌లో "ఫారెంట్" కొచ్చినగిలదని ఈ పత్రిక తెలియజేసింది.

ఈ నౌకకు తోడుగా మూడు కార్వెట్లు డిటాచి ప్రధాన కేంద్రంగాగల మూడు గస్తీ నౌకలు పనిచేయగలవు ఈ నౌకలలో ఒకటి రాకెట్‌లతో అమర్చినదని తెలుస్తున్నది.

మహారాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

బొంబాయి, ఫిబ్రవరి 10— రేపు ప్రారంభమై ఎనిమిది వారాలపాటు జరిగే మహారాష్ట్ర లెజిస్లేచర్ బడ్జెట్ సమావేశాలు అనధికారంగా వుంటాయని ఆశించబడుతున్నది.

ధరల పెరుగుదల, శివసేన ఆగడాలను ఎదుర్కొనడంలో ప్రభుత్వం పై వత్యంసదివాలయిం ముందు ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పికెటింగ్ చేసిన ప్రతిపక్ష నిరసన పాంథర్ సభ్యులపైన పోలీసుల దురుసుతనం సమస్యలపై ప్రతిపక్షాన్ని దుయ్యబట్టడానికి ప్రతిపక్షాలు సిద్ధమయింటున్నాయి.

రేపు మధ్యాహ్నం గవర్నరు శ్రీ అలీ యావర్ జంగ్ ఉభయసభలను ప్రారంభిస్తారు.

ఇరాన్‌లో అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణం: ఫ్రాన్స్ ఆమోదం

పారిస్, ఫిబ్రవరి 10— ఫ్రాన్స్, ఇరాన్‌లు నేడు బృహత్తరమైన వాణిజ్య, ఆర్థిక, సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి దీని ప్రకారం ఇరాన్‌లో కొన్ని కోట్ల డాలర్ల పెట్టుబడితో మూడిన నిర్మాణాంతకేతర సహాయ కార్యక్రమాన్ని ఫ్రాన్స్ చేపడుతుంది. తన పెట్రోల్ దిగుమతుల వ్యయం నాలు రెట్లుగా పెరిగినందున దాన్ని తగ్గించడానికి వీలుగా ఫ్రాన్స్ ఇట్టి ఒప్పందాన్ని కుదుర్చుకొన్నది.

ఇరాన్ నుంచి ఫ్రెంచి పెట్రోల్ దిగుమతులలో ఒక మూడిరి పెరుగుదలమాత్రమే వుండగలదని ఫ్రెంచి వర్గాలు మూడించాయి. పెట్రోల్ ధరలలో పెరుగుదల కారణంగా తనకు కాగల ఆదనపు ఖర్చును భరించడానికి మాత్రమే ఈ ఒప్పందం తోడ్పడగలదని ఫ్రెంచి అధికారులు భావిస్తున్నారు.

ఇరాన్‌లో పెక్కు అణువిద్యుత్ కేంద్రాలను ఫ్రాన్స్ నిర్మిస్తుంది అని 5 000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి తోడ్పడగలవు. ఈ పథకాలకు మొత్తం 120 కోట్ల డాలర్లు ఖర్చుకాగలదని అంచనా

త్వరలో వెలువడబోతున్న కొత్త తెలుగు దిన పత్రికలో ఉద్యోగావకాశాలు

ఉషోదయ పబ్లికేషన్స్ సంస్థ, విశాఖపట్నం నుంచి త్వరలోనే వెలువరించబోతున్న తమ కొత్త తెలుగు దినపత్రికలో వివిధ విభాగాలలో ఉద్యోగావకాశాలు కల్పించబోతున్నది తెలుగు పత్రికారచనలో ఈ దినపత్రిక ఒక సరికొత్త పద్ధతిలో ఉండబోతుంది. వార్తలు వ్యాఖ్యలు, అభిప్రాయాలూ, వ్యాసాలూ, అన్నింటికన్న సంపాదకీయ విమర్శలూ, తీర్పు దిద్దటంలో కొత్త తరహాలో, కొత్త పంథాలో ఉంటుంది.

1. సంపాదక విభాగం :

ఉపసంపాదకులు, విలేఖరులు: వీరికి పత్రికారచనలో అనగా జర్నలిజంలో మంచి అభిరుచి ఉండాలి. ఏది 'వార్త' అవుతుందో తెలుసుకునే గ్రహణశక్తి ఉండాలి. వార్తా సంస్థలు పంపేవార్తలూ, ఇతర సంస్థలు పంపే సమాచారాలూ, చక్కగా కుదించి, సవరించి తిరిగి రాయగల సామర్థ్యం, మంచిభాషలో తెలుగులోకి అనువాదంచేయగల సామర్థ్యం ఉపసంపాదకులకు తప్పనిసరిగా ఉండవలసిన అర్హతగా పరిగణించబడుతుంది.

2. ముద్రణ విభాగం :

ప్రెస్ సూపర్‌వైజర్స్ ఫోర్మన్, మెషీన్ ఆపరేటర్స్, కంపోజిటర్స్ ప్రూఫ్‌రీడర్స్: వీరికి అచ్చు, ముద్రణల్లో తగినంత పరిజ్ఞానం ఉండాలి. నిర్దిష్టమైన గడువులకు పనిచేసి చూపగల సామర్థ్యం ఉండాలి.

3. ప్రోసెస్ విభాగం :

ప్రోసెస్-ఇన్-చార్జ్, ఫోర్మన్, లైనో, హాఫ్‌టోన్ ఎచర్స్, కెమెరామెన్, హెల్పర్స్

4. నిర్వహణ విభాగం :

ఎడ్వర్టయిజ్‌మెంట్; సర్క్యులేషన్, స్టోర్స్, పర్చేస్, ఎకౌంట్స్ సెక్షన్‌లలో వివిధ పదవులకు ఎక్జిక్యూటివ్‌ల హోదాలోనూ, ఇతర హోదాలలోనూ, అర్హతగలవారు ఆఫీస్ అసిస్టెంట్లు, స్టెనోటైపిస్టులూ సెక్యూరిటీ వాచ్‌మన్, ఆఫీస్ బాయ్‌లూ

పై ఉద్యోగాలన్నింటికీ కూడా, అభ్యర్థుల వయస్సు 35 సంవత్సరాలలోపు ఉండాలి. వారు చేరదలచుకున్న ఉద్యోగానికి అవసరమయ్యే విద్యార్హతలు పొంది ఉండాలి. అనుభవం ఉండటం మంచిది. కాని అది అత్యవసరమైన అర్హతగా పరిగణించబడదు. మహిళలు తమకు అనువైన ఉద్యోగాల విషయంలో దరఖాస్తులు పెట్టవచ్చు. తెలుగు భాషాపరిజ్ఞానం రాయటంలోనూ, మాట్లాడటంలోనూకూడా-అన్ని పదవులకు అత్యవసరమైన అర్హతగా పరిగణించబడుతుంది.

అభ్యర్థులు తాము ఏ ఉద్యోగానికి దరఖాస్తు పెడుతున్నారో సూచిస్తూ, వయస్సు, విద్యార్హతలూ, అనుభవం, ఇప్పుడేదైనా ఉద్యోగంలో ఉంటే ఎంత జీతం సంపాదిస్తున్నదీ, ఇప్పుడు ఎంత జీతం కోరుకొంటున్నదీ మొదలగు అన్ని వివరాలతో, దరఖాస్తులను, ఈ ప్రకటన వెలువడిన 20 రోజులలోగా ఈ క్రింది చిరునామాకు పంపాలి :

మేనేజింగ్ డైరక్టర్
ఉష